RNI:TS-28-0030298

# తెలంగాణ డైలి న్యూస్

ప్రజల గుండె చప్పుడు

తెలుగు దినపత్రిక

telanganadailynews.in

epaper.tgdailynews.com

సంపుటి : 01 సంచిక : 214 శుక్రవారం, ఆగస్టు 14, 2026, పేజీలు - 06 వెల : 3/-

విలేకరులు కావలెను


తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా వెలువడుతున్న తెలంగాణ డైలి న్యూస్ జాతీయ దినపత్రికలో, బ్యూరో, మండలాల రిపోర్టర్‌గా పని చేయుటకు జిల్లాల, నియోజకవర్గ స్థాయుల్లో ఉత్సహవంతులైన యువతి,యువకులు కావలెను. కొత్త వారికి మరియు అనుభవం ఉన్నవారికి అవకాశం ఇవ్వబడును.

9553111142

## కేంద్రానికి షాక్: ఏకంగా 5 కీలక బిల్లులు బంద్!

# ప్రతిపక్షాల వ్యూహాత్మక దెబ్బ..

**ఢిల్లీ:** నేటితో ముగిసిన పార్లమెంట్ వర్షాకాల సమావేశాలు భారత రాజకీయంలో ఒక కొత్త చర్చకు తెరలేపాయి. జులై 20న సమావేశాలు ప్రారంభమైన సమయానికి, బెంగాల్ ఎన్నికల ఫలితాలు , వివిధ పార్టీల ఎంపీల చేరికతో అధికార ఎన్డీఏ కూటమి పూర్తి ఆధిక్యంలో కనిపించింది. ప్రతిపక్షాలు తీవ్ర ప్రతికూల పరిస్థితుల్లో ఉన్నాయని, కేంద్ర ప్రభుత్వం సభలో సులభంగానే తన అజెండాను నెరవేర్చుకుంటుందని విశ్లేషకులు భావించారు. కానీ, సభ ముగిసే సమయానికి సీన్ పూర్తిగా తిరగబడింది. విద్యార్థుల ఉద్యమం ఇచ్చిన మైలేజీని వ్యూహాత్మకంగా వాడుకున్న విపక్షాలు, పార్లమెంట్ వేదికగా కేంద్ర ప్రభుత్వాన్ని గట్టి డిఫెన్స్‌లో పడేశాయి. ఈ సమావేశాల్లో మోదీ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ముందుకు తెచ్చిన అనేక బిల్లులు ప్రతిపక్షాల ఆందోళనల హోరులో కొట్టుకుపోయాయి. దేశ రాజకీయ చిత్రాన్ని మార్చే



నియోజకవర్గాల పునర్విభజన రాజ్యాంగ సవరణ బిల్లుతో పాటు.. 'వికసిత్ భారత్ శిక్షా అధిష్ఠాన్' బిల్లు, ఎఫ్‌సీఆర్ఏ సవరణ బిల్లు, ఇండియన్ స్టాటిస్టికల్ ఇన్ స్టిట్యూట్ బిల్లు, అరెస్ట్ అయిన ప్రజాప్రతినిధుల తొలగింపు బిల్లులు ఆమోదం పొందలేకపోయాయి. ముఖ్యంగా డెలిమిటేషన్ విషయంలో డీఎంకే మద్దతు కూడగట్టాలని కేంద్రం భావించినప్పటికీ, కాంగ్రెస్ నాయకత్వంలో విపక్షాలు అమలు చేసిన పక్కా వ్యూహంతో ప్రాంతీయ పార్టీలేవీ ఎన్డీఏ వైపు మొగ్గు చూపలేకపోయాయి. ఫలితంగా లోక్‌సభ పర్ఫామెన్స్ కేవలం 19 శాతానికి, రాజ్యసభ 39 శాతానికి పడిపోయింది. దేశవ్యాప్తంగా కలకలం రేపిన నీట్ పేపర్ లీకేజీ వ్యవహారం, జంతర్ మంతర్ వద్ద విద్యార్థులు చేపట్టిన 'చలో సంసద్' పిలుపు ఈ సమావేశాలకు ప్రధాన మలుపుగా మారింది. నిరసన తెలుపుతున్న అహింసయుత విద్యార్థులపై పోలీసులు పెల్లెట్ తుపాకులు వాడారనే ఆరోపణలను ప్రతిపక్షాలు అస్త్రంగా మలచుకున్నాయి.

## మహిళలకు ఫ్రీగా ఆటోమేటిక్ కుట్టుమిషన్లు..

### ఒక్కోటి రూ.12 వేలు, ఈనెల 15 నుంచి దరఖాస్తులు



**హైదరాబాద్, ఆగస్టు 13:** బీసీ మహిళలకు ఆర్థిక స్వావలంబన కల్పించే దిశగా తెలంగాణ ప్రభుత్వం ఇంటింటా ఇందిరమ్మ కుట్టు మిషన్లు కార్యక్రమాన్ని ప్రారంభించింది. ఈ పథకం కింద రాష్ట్ర వ్యాప్తంగా 1.19 లక్షల ఆటోమేటిక్ కుట్టుమి షన్లను మహిళలకు ఉచితంగా పంపిణీ చేయ నున్నారు. ఒక్కో మిషన్ విలువ రూ.12 వేలుగా ఉండగా.. లబ్ధిదారులకు 100 శాతం సబ్సిడీపై అందించనున్నారు. ఈనెల 15 నుంచి దరఖాస్తులు స్వీకరించనున్నారు. తెలంగాణలోని బీసీ మహిళలకు రాష్ట్ర ప్రభుత్వం కీలక శుభవార్త అందించింది. మహిళలు ఇంటి నుంచే ఉపాధి పొందుతూ ఆర్థికంగా స్వావలంబన సాధించేందుకు ఉచిత ఆటోమేటిక్ కుట్టుమిషన్లను అందించేందుకు ప్రభుత్వం కొత్త కార్యక్రమాన్ని ప్రారంభించింది. ఇంటింటా ఇందిరమ్మ కుట్టు మిషన్లు పేరుతో చేపట్టిన ఈ పథకాన్ని మంత్రి పొన్నం ప్రభాకర్ సచివాలయంలో లాంఛనంగా ప్రారంభించారు. ఈ పథకం ద్వారా రాష్ట్రవ్యాప్తంగా 1.19 లక్షల మంది బీసీ మహిళలకు ప్రయోజనం కల్పించనున్నారు. తెలంగాణలోని 119 అసెంబ్లీ నియోజకవర్గాల్లో ఒక్కో నియోజకవర్గానికి 1,000 కుట్టుమిషన్ల చొప్పున పంపిణీ చేయాలని రేవంత్ రెడ్డి ప్రభుత్వం నిర్ణయించింది. ఒక్కో కుట్టుమిషన్ విలువ రూ.12 వేలు కాగా.. లబ్ధిదారుల నుంచి ఎలాంటి మొత్తం వసూలు చేయకుండా 100 శాతం సబ్సిడీపై అందజేయనున్నారు.

# త్వరలో బొగ్గు ఎక్ఛేంజ్..

### దేశమంతా ఒకే ధరకు బొగ్గు: కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి



**ఢిల్లీ:** దేశవ్యాప్తంగా బొగ్గుకు ఒకే ధర ఉండేలా చర్యలు తీసుకుంటున్నామని కేంద్ర మంత్రి జి. కిషన్ రెడ్డి తెలిపారు. త్వరలో కోల్ ఎక్ఛ్సేంజ్ ఏర్పాటు చేయనున్నట్లు వెల్లడించారు. దీనివల్ల విద్యుత్ ఉత్పత్తి వ్యయం తగ్గి వినియోగదారులకు తక్కువ ధరకు విద్యుత్ అందుబాటులోకి వచ్చే అవకాశం ఉంటుందని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం 2018 నుంచి బొగ్గు ధరలను పెంచలేదని కిషన్‌రెడ్డి పేర్కొన్నారు. అదే విధంగా సిమెంట్, స్టీల్ వంటి రంగాలకు సంబంధించిన ధరల విషయంలోనూ పెరుగుదలను నియంత్రించే చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. మినరల్స్ అంశంలో రాష్ట్రాలపై కేంద్ర ప్రభుత్వం పెత్తనం చేయబోదని కిషన్‌రెడ్డి స్పష్టం చేశారు. పన్నులు, సెస్‌ల విషయంలోనూ కేంద్రం జోక్యం చేసుకోదని తెలిపారు. రాష్ట్రాలకు ఉన్న హక్కులు, అధికారాలను గౌరవిస్తూనే ఖనిజ రంగ అభివృద్ధికి కేంద్రం సహకరిస్తుందని చెప్పారు. దేశంలో మినరల్స్ ఉత్పత్తిని పెంచేందుకు కేంద్ర ప్రభుత్వం పలు చర్యలు చేపడుతోందని కిషన్‌రెడ్డి తెలిపారు.

## రేవంత్.. నువ్వు ముఖ్యమంత్రివా లేక

# రియల్ ఎస్టేట్ ఏజెంటువా

### : హరీశ్ రావు


**హైదరాబాద్, ఆగస్టు 13:** రాష్ట్రంలో ఎక్కడ పడితే అక్కడ భూముల అమ్మకాలు చేస్తున్నారంటూ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిపై బీఆర్ఎస్ నేత, మాజీ మంత్రి హరీశ్ రావు తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. భూముల అమ్మకాలపై ప్రశ్నలు సంధిస్తూ సీఎంకు హరీశ్ లేఖ రాశారు. 'ఎక్కడ ప్రభుత్వ భూములు కనిపిస్తే అక్కడ అమ్మకాలేనా? నాడు ప్రభుత్వ భూములు పెద్దలు ఇచ్చిన జాతి సంపద అని ఉపన్యాసాలు దంచిన నువ్వు.. నేడు ఎక్కడ భూములు కనిపిస్తే అక్కడ వేలం వేస్తూ, ప్రజల ఆస్తులను అమ్మకానికి పెడుతున్నావు' అంటూ ఫైర్



అయ్యారు. కంచ గచ్చిబౌలి, లగచర్ల, మౌలానా ఆజాద్ నేషనల్ ఉర్దూ యూనివర్సిటీ నేడు రాయదుర్గ్ ఇలా ఎక్కడిక్కడ భూములు అమ్మే కుట్రలు చేస్తుండటం సిగ్గుచేటని మాజీ మంత్రి మండిపడ్డారు. రాయదుర్గ్ పన్మక్త గ్రామంలోని సర్వే నం.83/1 లో 10.63 ఎకరాల హెరిటేజ్ భూమిని ఆగస్టు 17, 21 తేదీల్లో వేలం వేయడానికి సిద్ధం కావడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. 2020లో ఇదే భూములపై రక్షణ కోరుతూ రేవంత్ కోర్టు మెట్లు ఎక్కారని గుర్తుచేశారు. ప్రతిపక్షంలో ఒక మాట.. అధికారంలోకి వచ్చిన తర్వాత మరో మాటనా అని ప్రశ్నించారు. హెరిటేజ్ భూములను కాపాడాల్సిన ప్రభుత్వం.. వాటినే వేలం వేసి అమ్మేందుకు ఎందుకు తొందరపడుతోందని నిలదీశారు. ఇదే సర్వే నంబర్‌లో గతంలో 6.2 ఎకరాలు సుమారు ఎకరాకు 237 కోట్ల చొప్పున వేలం వేస్తే, ఎస్‌బీఐ కోర్టుకు ఎక్కిందని... ప్రస్తుతం ఈ అంశం హైకోర్టు పరిధిలో ఉందని వెల్లడించారు. అయినా, అదే సర్వే నంబర్‌లో మరో వ్యక్తం చేశారు.

### ఆదాయానికి మించిన ఆస్తుల కేసులో

# సుప్రీంకోర్టుకు రాహుల్ గాంధీ



**న్యూఢిల్లీ:** ఆదాయానికి మించిన ఆస్తుల కేసులో అలహాబాద్ హైకోర్టు ఇచ్చిన ఆదేశాలను సవాల్ చేస్తూ కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ సుప్రీంకోర్టును ఆశ్రయించారు. ఆదాయానికి మించిన ఆస్తుల కేసును విచారించాలని అలహాబాద్ కోర్టు.. సీబీఐ, ఈడీని ఆదేశించిన విషయం తెలిసిందే. ఈ కేసును ఆగస్టు 17వ తేదీన చీఫ్ జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ జోయ్‌మాల్యా బాగ్చీ, వీ మోహనతో కూడిన ధర్మాసనం విచారించనున్నది. లోక్‌సభ విపక్ష నేత రాహుల్ గాంధీ ఆస్తులపై సీబీఐ ఇచ్చిన వివరణ పట్ల గతంలో అలహాబాద్ హైకోర్టు అసంతృప్తి వ్యక్తం చేసింది. విచారణకు చెందిన కొత్త అఫిడవిట్‌ను దాఖలు చేయాలని జూలై 20వ తేదీన లక్నో బెంచ్ ఆదేశాలు జారీ చేసింది. ఈడీ విచారణ సమయంలో ఆదాయానికి మించిన ఆస్తుల కేసులో ఏవైనా డాక్యుమెంట్లు సేకరించారా అని కూడా హైకోర్టు ప్రశ్నించింది. కర్నాటక నివాసి ఎస్ విఘ్నేశ్ సిసిర్ దాఖలు చేసిన రిట్ పిటీషన్ ఆధారంగా కోర్టు ఆదేశాలు ఇచ్చింది. రాహుల్ గాంధీకి ద్వంద్వ పౌరసత్వం ఉన్నట్లు కూడా గతంలో విఘ్నేశ్ ఓ పిల్ దాఖలు చేసిన విషయం తెలిసిందే.

# స్మార్ట్ రేషన్ కార్డులు వచ్చేశాయ్..

### రేవంత్, ఉత్తమ్ ఫోటోలు.. హోలోగ్రామ్, క్యూఆర్ కోడ్

**హైదరాబాద్, ఆగస్టు 13:** తెలంగాణలో రేషన్ లబ్ధిదారులకు పంపిణీ చేయాల్సిన స్మార్ట్ రేషన్ కార్డులు వచ్చేశాయి. ఈ క్రమంలోనే తాజాగా రాష్ట్ర ప్రభుత్వం మోడల్ స్మార్ట్ రేషన్ కార్డును విడుదల చేసింది. పౌర సరఫరా వ్యవస్థను టెక్నికల్‌గా మరింత బలోపేతం చేసే దిశగా సర్కార్ ఈ కొత్త తరహా రేషన్ కార్డులను అందుబాటులోకి తీసుకువస్తోంది. డిజిటల్ ధ్రువీకరణ, ఆధునిక భద్రతా ప్రమాణాలతో రూపొందించిన ఈ స్మార్ట్ రేషన్ కార్డులు లబ్ధిదారుల వివరాలను వేగంగా గుర్తించేలా ఉపయోగపడ నున్నాయి. ఆగస్ట్ 15 నుంచి ఈ స్మార్ట్ రేషన్ కార్డులు జారీ చేయనున్నారు. తెలంగాణలో అర్హులైన పేద కుటుంబాలకు కొత్త రూపంలో స్మార్ట్ రేషన్ కార్డులు అందుబాటులోకి రానున్నాయి. ఆహార భద్రత కార్డుల పంపిణీని మరింత ఆధునికంగా, పారదర్శకంగా నిర్వహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం




కొత్త డిజైన్‌తో స్మార్ట్ రేషన్ కార్డులను రూపొందించింది. ఈ కార్డుల నమూనాను ప్రభుత్వం విడుదల చేయడంతో వాటిలో ఉండే ప్రత్యేకతలపై ఆసక్తి నెలకొంది. స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఆగస్ట్ 15వ తేదీన సంగారెడ్డిలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీని అధికారికంగా ప్రారంభించనున్నారు.

# ఏపీలో అదానీ గ్రూప్ మరో భారీ పెట్టుబడి..

### చంద్రబాబుతో భేటీ, రూ.16 వేల కోట్లతో టైటానియం ప్లాంట్

**శ్రీకాకుళం:** ఏపీలో పెట్టుబడులు పెట్టేందుకు అదానీ గ్రూప్ మరో కీలక ప్రతిపాదన తీసుకొచ్చింది. శ్రీకాకుళం జిల్లాలో సుమారు రూ.16 వేల కోట్లతో టైటానియం ప్లాంట్ ఏర్పాటు చేయనుంది. ఈ అంశంపై కరణ్ అదానీ నేతృత్వంలోని ప్రతినిధులు సీఎం చంద్రబాబుతో చర్చించారు. రాష్ట్రంలోని బీచ్‌శాండ్‌లో లభించే ఇల్మెనైట్‌ను వినియోగించి టైటానియం ఆధారిత ఉత్పత్తులను తయారు చేసే అవకాశాలను సమావేశంలో వివరించారు. దీంతో పాటు పలు ప్రతిపాదనలను కూడా సంస్థ ప్రతినిధులు ప్రభుత్వం ముందుంచారు. ఆంధ్రప్రదేశ్‌లో భారీ పారిశ్రామిక పెట్టుబడులకు మరో కీలక అడుగు పడింది. అదానీ గ్రూప్ రాష్ట్రంలో సుమారు రూ.16 వేల కోట్ల పెట్టుబడితో టైటానియం ప్లాంట్ ఏర్పాటు చేసే ప్రతిపాదనను ముందుకు తీసుకు వచ్చింది. శ్రీకాకుళం జిల్లాలో ఈ ప్లాంట్‌ను ఏర్పాటు చేసే అంశంపై అదానీ పోర్ట్స్ అండ్ సెజ్ లిమిటెడ్ ఎండీ కరణ్ అదానీ నేతృత్వంలోని ప్రతినిధుల బృందం ముఖ్యమంత్రి



చంద్రబాబు నాయుడుతో సమావేశమై చర్చించింది. ఆంధ్రప్రదేశ్ సచివాలయంలో జరిగిన ఈ భేటీలో ఏపీలో లభించే బీచ్‌శాండ్ మినరల్స్‌కు విలువ జోడించి అధిక విలువ కలిగిన ఉత్పత్తులను తయారు చేసే అవకాశాలపై ప్రధానంగా చర్చ జరిగినట్లు ప్రభుత్వం వెల్లడించింది. కేవలం ఖనిజాలను మాత్రమే వెలికితీసి విక్రయించడం కాకుండా.. వాటిని రాష్ట్రంలోనే ప్రాసెస్ చేసి ఫైనల్ ఉత్పత్తులుగా మార్చడం ద్వారా పారిశ్రామిక అభివృద్ధికి ఊతమివ్వాలని సీఎం చంద్రబాబు.. అదానీ కంపెనీ ప్రతినిధులకు సూచించారు. బీచ్‌శాండ్‌లో లభించే ఇల్మెనైట్ ఖనిజాన్ని ప్రాసెస్ చేయడం ద్వారా టైటానియం స్లాగ్, టైటానియం డయాక్సైడ్, టైటానియం స్పాంజ్ వంటి ఉత్పత్తులను తయారు చేయవచ్చని అదానీ గ్రూప్ ప్రతినిధులు సీఎం చంద్రబాబుకు వివరించినట్లు తెలుస్తోంది. వాటికి పెయింట్స్, కోటింగ్స్, కాస్మెటిక్స్, ప్లాస్టిక్స్, పాలిమర్స్, యూవీ ప్రొటెక్షన్ ఉత్పత్తుల వంటి రంగాల్లో వినియోగం ఉంటుందని ముఖ్యమంత్రికి వివరించారు. అరుదైన భూఖనిజాల విషయంలో ఇతర దేశాలపై ఆధారపడే పరిస్థితిని తగ్గించేందుకు రాష్ట్రంలోనే విలువ ఆధారిత ఉత్పత్తుల తయారీకి ప్రాధాన్యం ఇవ్వాలని చంద్రబాబు.. సంబంధిత అధికారులకు సూచించారు. ఇందుకు అవసరమైన అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానం, సాంకేతిక భాగస్వామ్యాలను గుర్తించాలని ఆదేశించినట్లు ప్రభుత్వం తెలిపింది. టైటానియం ప్లాంట్‌కే పరిమితం కాకుండా విశాఖపట్నంలో పలు ప్రాజెక్టులపై కూడా అదానీ గ్రూప్ ప్రతినిధులు వివరాలు అందించారు.

## డొనాల్డ్ ట్రంప్ టీమ్ లో బిగ్ వికెట్ డౌన్



**అమెరికా:** అమెరికా అధ్యక్షుడి అధికారిక నివాసం.. వైట్‌హౌస్ ప్రెస్ సెక్రటరీ కరోలిన్ లీవిట్ తన పదవికి రాజీనామా చేశారు. ఈ నెల చివరి నాటికి ఆమె తన బాధ్యతల నుంచి తప్పుకోనున్నారు. ఈ విషయాన్ని ఆమె అధికారికంగా ప్రకటించారు. అత్యంత ప్రతిష్టాత్మకమైన వైట్‌హౌస్ మీడియా ప్రతినిధి బాధ్యతలను స్వీకరించిన వారిలో అత్యంత పిన్న వయస్కురాలిగా లీవిట్ నూతన రికార్డును లిఖించారు. తన ఇద్దరు చిన్న పిల్లలతో ఎక్కువ సమయం గడపాలనే ఉద్దేశంతోనే ఆమె ఈ వైట్‌హౌస్ నుంచి వైదొలగుతున్నట్లు వెల్లడించారు. 28 ఏళ్ల వయసున్న లీవిట్.. డొనాల్డ్ ట్రంప్ రెండో విడత ప్రమాణ స్వీకారం చేసిన ప్రారంభ రోజుల్లోనే వైట్ హౌస్ ప్రెస్ సెక్రెటరీగా నియమితులయ్యారు. ట్రంప్ క్యాంప్ లో కీలకంగా వ్యవహించారు. ఆయనకు అత్యంత నమ్మకస్తురాలిగా లీవిట్ కు పేరుంది. దాదాపు 18 నెలలుగా వైట్‌హౌస్ ప్రెస్ సెక్రెటరీగా బాధ్యతలను నిర్వర్తిస్తూ వచ్చారు. ఈ ఏడాది ఏప్రిల్ చివరి వారంలో ఆమె సెలవుల్లో వెళ్లారు. మే లో రెండో సంతానంగా ఆడబిడ్డకు జన్మనిచ్చారు. ఈ సెలవుల తర్వాత తిరిగి ఇటీవలే విధుల్లో చేరారు. వైట్‌హౌస్ ప్రెస్ సెక్రటరీగా అవసరమైన సమయం, శ్రద్ధను కేటాయిస్తూనే తల్లిగా ఇద్దరు పిల్లల పట్ల బాధ్యతలను నెరవేర్చడం అత్యంత కష్టంగా మారిందని లీవిట్ ఎక్స్ లో పేర్కొన్నారు. ఇద్దరు పిల్లలు, కుటుంబానికి ఎక్కువ సమయాన్ని కేటాయించాలనే ఉద్దేశంతో ప్రెస్ సెక్రెటరీ పదవి నుంచి తప్పుకోవాల్సి వచ్చిందని వివరించారు. ఏడాదిన్నర కాలంగా వైట్ హౌస్ ప్రెస్ సెక్రటరీగా పనిచేయడం నా జీవితంలో లభించిన ఒక గొప్ప గౌరవం, సాహసం అని ఆమె అభివర్ణించారు.

# పరిగి తహసీల్దార్ కార్యాలయంలో సమయానికి రాని అధికారులు

- మధ్యాహ్నం దాటినా తెరుచుకొని తహసిల్దార్ రిజిస్ట్రేషన్ రూములు
- రిజిస్ట్రేషన్ల కోసం వచ్చి ఆఫీస్ ముందే నిరీక్షణ...
- సరైన సమాధానం చెప్పని సిబ్బంది








**పరిగి, ఆగస్టు 14 ( తెలంగాణ డైలి న్యూస్ ) :** సమయానికి రాని అధికారులు రెండు రోజులుగా నిలిచిన రిజిస్ట్రేషన్లు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్న దూర ప్రాంతాల నుండి వచ్చిన ప్రజలు, వికారాబాద్ జిల్లా పరిగి మండల తహసీల్దార్ కార్యాలయంలో అధికారుల తీరు తీవ్ర వివాదాస్పదంగా మారింది. బాధ్యతాయుతమైన పదవుల్లో ఉంటూ ప్రజలకు సేవలు అందించాల్సిన అధికారులు కార్యాలయానికి రాకుండా నిర్లక్ష్యం వహిస్తుండటంతో మండల ప్రజలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. గురువారం మధ్యాహ్నం 1 గంట దాటినా ఒక్క అధికారి కూడా కార్యాలయానికి రాకపోవడం అధికారుల పనితీరుకు అద్దం పడుతోంది. గడిచిన రెండు రోజులుగా తహసీల్దార్ కార్యాలయంలో రిజిస్ట్రేషన్ల ప్రక్రియ పూర్తిగా నిలిచిపోయింది. దూర ప్రాంతాల నుంచి, గ్రామాల్లో నుంచి పనులు వదులుకుని వచ్చిన ప్రజలు, రైతులకు నిరాశే ఎదురవుతోంది. "రెండు రోజులుగా ఆఫీసు చుట్టూ తిరుగుతున్నాం, ఎవరిని అడిగినా సరైన సమాధానం చెప్పేవారు లేరు" అని బాధితులు తమ ఆవేదనను వెళ్లగక్కుతున్నారు. చాలాన్లు చెల్లించి, రిజిస్ట్రేషన్ స్లాట్లు బుక్ చేసుకున్న వారు రోజంతా ఆఫీస్ ముందు నిరీక్షించి వెనుదిరగాల్సి వస్తోంది.

**అధికారులు వస్తారా రారా అని సరైన సమాధానం చెప్పని సిబ్బంది**

తహసీల్దార్ ఏదైనా జిల్లా స్థాయి అధికారిక సమీక్షలు లేదా ఇతర అత్యవసర విధుల నిమిత్తం బయటకు వెళ్లినప్పుడు, కార్యాలయంలో డిప్యూటీ తహసీల్దార్ అందుబాటులో ఉండి ప్రజల సమస్యలను, రిజిస్ట్రేషన్లను చూసుకోవాల్సి ఉంటుంది. కానీ పరిగి కార్యాలయంలో అటు తహసీల్దార్ గానీ, ఇటు డిప్యూటీ తహసీల్దార్ గానీ అందుబాటులో లేకపోవడంపై ప్రజలు తీవ్ర మండిపడుతున్నారు. కనీసం విధులకు రాకపోవడంపై సిబ్బంది వద్ద కూడా ఎలాంటి సమాచారం లేకపోవడం గమనార్హం. ఇదే విషయమై కొందరు డిప్యూటీ తహసిల్దార్ కు ఫోన్ చేసి అడిగితే నాకు లాగిన్ లేదు నేను ఎలా రిజిస్ట్రేషన్ చేయాలని సమాధానం చెప్పినట్టు ప్రజలు చెప్తున్నారు.

**ఉన్నతాధికారులు స్పందించాలి..**

ప్రభుత్వ కార్యాలయాల్లో అధికారుల పర్యవేక్షణ కరువైందని, సమయపాలన పాటించకుండా ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తున్నారని బాధితులు ఆరోపిస్తున్నారు. లక్షల రూపాయల వ్యాపారాలు, అత్యవసర భూమి రిజిస్ట్రేషన్లు నిలిచిపోవడంతో తీవ్ర నష్టం వాటిల్లుతోందని వాపోతున్నారు. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్, ఉన్నతాధికారులు తక్షణమే స్పందించి, పరిగి తహసీల్దార్ కార్యాలయ అధికారుల గైర్హాజరుపై విచారణ జరిపి తగిన చర్యలు తీసుకోవాలని, నిలిచిపోయిన రిజిస్ట్రేషన్లను వెంటనే పునరుద్ధరించాలని మండల ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

# సౌత్ జోన్ లగోరి పోరు
## విన్నర్‌గా తెలంగాణ బాయ్స్ టీమ్




- బాయ్స్ టీమ్‌కు మొదటి స్థానం.. గర్ల్స్ టీమ్‌కు ద్వితీయ స్థానం
- విజేతలను అభినందించిన క్రీడాభిమానులు

**వికారాబాద్, ఆగస్టు 14 ( తెలంగాణ డైలి న్యూస్ ):** ఆంధ్రప్రదేశ్‌లోని అనకాపల్లిలో గల డీ పాల్ స్కూల్ వేదికగా ఆగస్టు 8, 9 తేదీలలో నిర్వహించిన 1వ సౌత్ జోన్ లగోరి నేషనల్ ఛాంపియన్‌షిప్‌లో తెలంగాణ రాష్ట్ర జట్లు అద్భుత ప్రదర్శనతో విజేతలుగా నిలిచాయి. దక్షిణాది రాష్ట్రాలైన ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, తమిళనాడు, కేరళ, కర్ణాటకల నుంచి లగోరి జట్లు హోరాహోరీగా పాల్గొన్న ఈ పోటీల్లో తెలంగాణ క్రీడాకారులు తమ ప్రతిభతో మెరిశారు. విజేతలుగా బాయ్స్.. రన్నరప్‌గా గర్ల్స్, ఈ ఛాంపియన్‌షిప్‌లో తెలంగాణ బాయ్స్ టీమ్ అత్యుత్తమ ప్రదర్శన కనబరిచి ప్రథమ స్థానంలో (ఛాంపియన్) నిలిచి ట్రోఫీని కైవసం చేసుకుంది. అలాగే తెలంగాణ గర్ల్స్ టీమ్ కూడా పట్టుదలతో పోరాడి ద్వితీయ స్థానం (రన్నరప్) సాధించి రజత పతకంతో మెరిసింది.

**శిక్షకులకు, క్రీడాకారులకు అభినందనల వెల్లువ**

తెలంగాణ జట్ల విజయానికి నిరంతరం మార్గదర్శకత్వం వహించిన రాష్ట్ర కార్యదర్శి పి. నవీన్ కుమార్, కోచ్‌లు విశాల్, సచిన్, సుక్యునాలను పలువురు ప్రశంసించారు. క్రీడాకారులను ఎప్పటికప్పుడు ప్రోత్సహిస్తూ విజయంలో కీలక పాత్ర పోషించిన వీరిలో వికారాబాద్ జిల్లాకు చెందిన వారు ఉండటం పట్ల జిల్లా క్రీడాభిమానులు, ప్రజాప్రతినిధులు హర్షం వ్యక్తం చేశారు.

రాష్ట్రానికి, జిల్లాకు మంచి పేరు తీసుకువచ్చిన విద్యార్థులకు, జట్ల మేనేజ్‌మెం ట్‌కు ఈ సందర్భంగా క్రీడాభిమా నులు, తల్లిదండ్రులు హృదయపూర్వక అభిన ందనలు తెలియజేశారు. భవిష్యత్తులో కూడా క్రీడాకారులు జాతీయ స్థాయిలోమరి న్నిపతకాలు సాధించాలని ఆకాంక్షించారు

# పరిగి మున్సిపాలిటీ పరిధిలో లో వోల్టేజ్ సమస్య ఉంటే తెలుపండి

- మున్సిపల్ చైర్‌పర్సన్ కుడుముల రజిత వెంకటేష్
- ఫిర్యాదు అందిన వెంటనే కొత్త ట్రాన్స్‌ఫార్మర్ల ఏర్పాటు



**పరిగి, ఆగస్టు 14 ( తెలంగాణ డైలి న్యూస్ ):** పరిగి మున్సిపల్ పరిధిలో ప్రజలు ఎదుర్కొంటున్న లో వోల్టేజ్ సమస్యను శాశ్వతంగా పరిష్కరించేందుకు చర్యలు చేపడుతున్నట్లు మున్సిపల్ చైర్‌పర్సన్ కుడుముల రజిత వెంకటేష్ తెలిపారు. పట్టణంలోని కొన్ని వార్డులలో లో వోల్టేజ్ సమస్య ఉన్నట్లు తమ దృష్టికి వచ్చిందని, ఏ ఏరియాలోనైనా విద్యుత్ సమస్యలు ఉంటే ప్రజలు వెంటనే మున్సిపల్ కార్యాలయందలో ఫిర్యాదు చేయాలని కోరారు. ఫిర్యాదులు అందిన వెంటనే సంబంధిత అధికారులతో ఆయా ప్రాంతాలను పరిశీలిం చి, అవసరమైన చోట్ల నూతన డిస్ట్రిబ్యూషన్ ట్రాన్స్‌ఫార్మర్ల ను ఏర్పాటు చేస్తామని స్పష్టం చేశారు. పరిగి నియోజకవర్గ సమగ్ర అభివృద్ధికి ఎమ్మెల్యే సహకారం ఎల్లప్పుడూ ఉందని, వారి మార్గదర్శకత్వంలో పరిగి పట్టణాన్ని విద్యుత్, తాగునీరు, సీసీ రోడ్లు, డ్రైనేజీ తదితర మౌలిక వసతుల కల్పనలో ఆదర్శంగా తీర్చిదిద్దుతామని హామీ ఇచ్చారు. ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా పనిచేస్తున్నా మని, ప్రజలు ఎలాంటి సమస్యలు ఉన్నా సంకోచించకుండా మున్సిపల్ కార్యాలయాన్ని సంప్రదించాలని ఈ సందర్భంగా విజ్ఞప్తి చేశారు.

# ఎంపీడీవో కార్యాలయంలో నిధులు స్వాహా

- గుట్టురట్టు చేస్తూ ఆడియోలు విడుదల.
- సమగ్ర విచారణకు ఎంఆర్‌పీఎస్ డిమాండ్
- అధికారుల తీరుపై 'ఆనేగాళ్ల ఆనంద్' ఆగ్రహం..



**కొందుర్గు, ఆగస్టు 14 ( తెలంగాణ డైలి న్యూస్ ) :** ప్రజల సంక్షేమం కోసం ప్రభుత్వం కేటాయించిన ప్రజాధనాన్ని నిబంధనలకు విరుద్ధంగా ప్రైవేట్ వ్యక్తులు, చివరికి డ్రైవర్ల పేర్లతో కూడా విత్‌డ్రా చేసినట్లు తమ వద్ద పక్కా ఆధారాలు ఉన్నాయని ఆనంద్ మాదిగ బహిర్గతం చేశారు. మండల పరిషత్‌లో నిధుల అక్రమ విత్‌డ్రాలపై సమగ్ర విచారణ జరపాలి. ఎంఆర్‌పీఎస్ మండల అధ్యక్షుడు ఆనేగాళ్ల ఆనంద్ మాదిగ డిమాండ్, రంగా రెడ్డి జిల్లా కొందుర్గ్ మండల ప్రజా పరిషత్‌లో ప్రభుత్వ నిధుల అక్రమ విత్‌డ్రాలపై సమగ్ర విచారణ చేపట్టాలని ఎంఆర్‌పీఎస్ కొందుర్గ్ మండల అధ్యక్షుడు ఆనేగాళ్ల ఆనంద్ మాదిగ డిమాండ్ చేశారు. ఈ వ్యవహారానికి సంబం ధించి అధికారుల పనితీరుపై ఆయన తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పిస్తూ పలు ఆడియో రికార్డింగ్‌లను విడుదల చేయడం స్థానికంగా తీవ్ర సంచలనం సృష్టిస్తోంది. ?ప్రజల సంక్షే మం కోసం ప్రభుత్వం కేటాయించిన ప్రజా సొమ్మును నిబంధనలకు విరుద్ధంగా పక్కదోవ పట్టించారని ఆయన ఆరోపించారు. అధికారులు తీవ్ర బాధ్యతారాహిత్యంతో వ్యవహరిస్తూ ప్రైవేట్ వ్యక్తుల ద్వారా, చివరికి డ్రైవర్ పేరుతో సైతం నిధులను విత్‌డ్రా చేశారని, ఇందుకు సంబంధించిన స్పష్టమైన ఆధారాలు తమ వద్ద ఉన్నాయని పేర్కొన్నారు. ప్రభుత్వ నిధులను ఈ విధంగా చట్టవిరుద్ధంగా విత్‌డ్రా చేయడం తీవ్రమైన నేరమని, అధికారుల యంత్రాంగం నిధుల పంపిణీలో పారదర్శకతను పూర్తిగా పక్కనబెట్టిందని ఆయన మండిపడ్డారు. ప్రభుత్వ నిధులు ఎవరెవరి ఖాతాల ద్వారా విత్‌డ్రా అయ్యాయి, వాటిని ఏ అవసరాల కోసం వినియోగించారు,

ఈ ప్రక్రి య లో ప్రభుత్వ నిబంధనలను పాటించారా లేదా అనే అంశాలపై ఉన్నతాధికారులు లోతుగా పరిశీలించాలని కోరారు. మండల పరిషత్ నిధుల దుర్వినియోగంపై ప్రభుత్వం వెంటనే ఉన్నతస్థాయి సమగ్ర విచారణకు ఆదేశించాలని, అక్రమాలు జరిగి నట్లు నిర్ధారణ అయి తే నిధుల దుర్వినియోగానికి బాధ్యులైన సంబ ంధిత అధికారులు, ఇతర వ్యక్తులపై చట్టప రమైన కఠిన చర్యలు తీసుకోవాలని ఆనేగాళ్ల ఆనంద్ మాదిగ విజ్ఞప్తి చేశారు. ప్రజా సొమ్ము దుర్వినియోగం కాకుండా అధికారులు ఇకనై నా బాధ్యతాయుతంగా వ్యవహరించాలని స్పష్టం చేశారు.

# వంద శాతం ఎస్ఐఆర్ పూర్తి బిఎల్ఓలకు ఘన సన్మానం




**పరిగి, ఆగస్టు 14 ( తెలంగాణ డైలి న్యూస్ ) :** వంద శాతం ఎస్ఐఆర్ పూర్తి చేసిన బిఎల్ఓలకు ఘన సన్మానం పరిగి మున్సిపల్ పరిధిలోని 2 వార్డు మల్లెమోని గూడలో ఎస్ఐఆర్ ప్రక్రియను విజయవంతంగా 100 శాతం పూర్తి చేసిన బిఎల్ఓలు రొంపల్లి వెంకటమ్మ, గోనెల అరుణలను బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, మాజీ కౌన్సిలర్ మౌలానా, కాంటెస్టెడ్ కౌన్సిలర్ తుమ్మల శ్రీశైలం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. ఎస్ ఐ ఆర్ ప్రక్రియలో బిఎల్ఓలు అత్యంత కీలకంగా వ్యవహరించి, నిర్దేశిత లక్ష్యాన్ని శతశాతం పూర్తి చేయడం అభినందనీయ మన్నారు. ప్రజా సేవలో, విధి నిర్వహణలో ప్రదర్శించిన ఈ నిబద్ధత ఇతరు లకు ఆదర్శంగా నిలుస్తుందని కొనియాడారు. అనంతరం బిఎల్ఓలను శాలువాలు, పూల మాలలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఎండి ముజహీద్, పలువురు స్థానిక నాయకులు, కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు.

# కదలని ఎన్‌వోసీ ఫైళ్లు




**మేడ్చల్:** ప్లాట్లు, ఇండ్లను అత్యవసరం కోసం అమ్ముకునేందుకు ప్రైవేట్ ఆస్తుల యజమానులు ఎన్‌వోసీ కోసం దరఖాస్తులు చేసుకున్నారు. అయితే సంబంధిత ఫైళ్లు ముందుకు కదలడం లేదన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. మేడ్చల్ జిల్లాలోని మేడ్చల్, మల్కాజిగిరి, ఉప్పల్, కూకట్‌పల్లి, కుత్బుల్లాపూర్ నియోజకవర్గాల్లోని వివిధ ప్రాంతాల్లో ప్రైవేట్ ఆస్తులను కాంగ్రెస్ ప్రభుత్వం 22ఏ నిషేధిత జాబితాలో చేర్చింది. ఈ నేపథ్యంలో ప్రైవేట్ ఆస్తుల యజమానులు ఎన్‌ఓసీల కోసం మేడ్చల్-మల్కాజిగిరి జిల్లాలోని జిల్లా కలెక్టరేట్ కార్యాలయానికి క్యూ కడుతున్నారు.

# పరిగిలో ఘనంగా హర్ ఘర్ తిరంగా యాత్ర



**పరిగి, ఆగస్టు 14 ( తెలంగాణ డైలి న్యూస్ ) :** పరిగి పట్టణ కేంద్రంలో బిజెపి ఆధ్వర్యంలో 'హర్ ఘర్ తిరంగా' యాత్రను ఘనంగా నిర్వహించారు. బిజెపి పరిగి పట్టణ అధ్యక్షుడు బాలకృష్ణ రెడ్డి, మండల అధ్యక్షురాలు అనసూయ శ్యామ్ సుందర్ నాయకత్వంలో చేపట్టిన ఈ కార్యక్రమంలో పరిగి అసెంబ్లీ ఇన్‌చార్జ్ మారుతి కిరణ్ బూనేటి, పార్టీ నాయకుడు వెన్న ఈశ్వరప్ప ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. పట్టణంలో జరిగిన ఈ యాత్రలో కార్యకర్తలు జాతీయ జెండాలు చేతబూని దేశభక్తి నినాదాలు చేశారు. ఈ సందర్భంగా బిజెపి నాయకులు మాట్లాడుతూ, తిరంగా భారత దేశ గౌరవానికి ప్రతీక అని పేర్కొన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పిలుపు మేరకు ప్రతి ఒక్కరూ తమ ఇళ్లపై జాతీయ జెండాను ఎగురవేయాలని కోరారు. దేశ స్వాతంత్ర్యం కోసం ప్రాణాలర్పించిన మహనీయుల త్యాగాలను స్మరించుకుంటూ, దేశ ఐక్యత మరియు సమగ్రతను కాపాడటానికి అందరూ బాధ్యతగా ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు రామచంద్రయ్య, రాము యాదవ్, పెంటయ్య గుప్తా, కేశవులు, ముకుంద నాగేశ్వర్, డి. ఆంజనేయులు, పరిగి అసెంబ్లీ కన్వీనర్ ఉగ్ర నరసింహ, పరిగి మం డల మాజీ అధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డి, జిల్లా ఎస్సీ మోర్చా నాయకుడు శ్యాంసుందర్, బీజే వైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి కృష్ణ ముని అశోక్, రంగంపల్లి గ్రామ ఉపసర్పంచ్ రమేష్, మహిళా మోర్చా పట్టణ అధ్యక్షురాలు అనూష, జిల్లా మహిళా మోర్చా నాయకురాలువాణిశ్రీ గుప్తా, లక్ష్మి,
పట్టణ ప్రధాన కార్యదర్శి ఎస్పీ శీను, సుల్తాన్పూర్ నగేష్, బిజెపి నాయ కులు కంకల్ రవీందర్, కన్నయ్యల రాజు, పోల్కంపల్లి భీమయ్య, ఖుదాన్పూర్ శ్రీనివాస్, మిట్టకోడూర్ రవి, రాపోలు వెంకటయ్య, కాలాపూర్ నరసింహ, జిల్లా ధార్మిక సెల్ జాయింట్ కన్వీనర్ జాక సురేష్ బాబు, ప్రభా కర్, బీజేవైఎం అసెంబ్లీ కో-కన్వీనర్ మనో హర్ గౌడ్, వివిధ పాఠశాలలు, కళాశాలల విద్యార్థులు మరియు కార్యకర్తలు పెద్ద సంఖ్య లో పాల్గొన్నారు.

# విద్యార్థులు చదువుపై శ్రద్ధ చూపాలి

- గ్రామ యువ నాయకులు అర్జున్ రెడ్డి, జావిద్ ఖాన్
- ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు బ్యాగుల పంపిణీ




**దోమ, ఆగస్టు, 14 ( తెలంగాణ డైలి న్యూస్ ) :** విద్యార్థులు చదువుపై ప్రత్యేక శ్రద్ధ చూపి ఉన్నత లక్ష్యాలను సాధించాలని గ్రామ యువ నాయకులు అర్జున్ రెడ్డి, జావీద్ ఖాన్ అన్నారు. గురువారం దోమ మండల పరిధిలోని శివరెడ్డిపల్లి ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు బ్యాగులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. విద్యార్థి దశ ఎంతో కీలకమని, క్రమశిక్షణతో చదువుకుంటే భవిష్యత్తులో ఉన్నత స్థాయికి చేరుకోవచ్చన్నారు. పేద విద్యార్థులను ప్రోత్సహించాలనే ఉద్దేశంతో తమ వంతుగా బ్యాగులను అందజేసినట్లు తెలిపారు. విద్యార్థులు చదువుతో పాటు మంచి నడవడిక, క్రమశిక్షణ అలవర్చుకోవాలని సూచించారు. అనంతరం పాఠశాల ప్రధానోపాధ్యాయులు నర్సిములు మాట్లాడుతూ.. విద్యార్థులకు అవసరమైన వస్తువులను అందజేసి ప్రోత్సహించిన అర్జున్ రెడ్డి, జావీద్ ఖాన్‌లను అభినందించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు, గ్రామ పెద్దలు ఘనపురం రాజు, పెంటయ్య, మతిన్ ఖాన్, భీమయ్య, కృష్ణయ్య, రామకృష్ణ, చోటు, తదితరులు పాల్గొన్నారు.

# ఫర్టిలైజర్ షాప్‌లో తనిఖీ చేసిన జిల్లా టాస్క్ ఫోర్స్ బృందం

**పరిగి, ఆగస్టు 14 ( తెలంగాణ డైలి న్యూస్ ) :** ఫర్టిలైజర్ షాప్‌లో ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా టాస్క్ ఫోర్స్ బృందం వికారాబాద్ జిల్లా పరిగి మండలం రంగాపూర్ గ్రామంలోని ఎరువుల దుకాణాలలో గురువారం జిల్లా టాస్క్ ఫోర్స్ బృందం ఆకస్మిక తనిఖీలు నిర్వహించింది. ఈ తనిఖీల్లో భాగంగా యంత్రంలో నమోదు చేసిన నిల్వ వివరాలు, షాప్‌లోని నిల్వలు సరిగ్గా ఉన్నాయో లేదో సరిచూశారు. అలాగే వ్యాపార రికార్డులు, రిజిస్టర్లు, బిల్లు పుస్తకాలు, అనుమతి పత్రాలను (లైసెన్సులు) క్షుణ్ణంగా తనిఖీ చేశారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూసుకోవాలని, దుకాణదారులు ఒక సహాయకుడిని ఏర్పాటు చేసుకుని చరవాణి అనువర్తనం (యాప్) ద్వారా రైతులకు సులభంగా ఎరువులు కొనుగోలు చేసేలా సహకరించాలని అధికారుల బృందం సూచించింది. నాణ్యమైన విత్తనాలు, ఎరువులను



మాత్రమే రైతులకు అందజేయాలని స్పష్టం చేశారు. ఈ తనిఖీ బృందంలో రెవెన్యూ, వ్యవసాయ, పోలీసు శాఖల అధికారులు రాజిత, అడా అరుణ, ఈ. గోపాల్ గౌడ్ (సహాయక సబ్ ఇన్‌స్పెక్టర్), ఎమ్. రామచందర్ తదితరులు పాల్గొన్నారు.

# చిలగడదుంపల్లో నిజంగానే విటమిన్ ఎ ఉంటుందా
## దీంతో ఎలాంటి పోషకాలు లభిస్తాయి

చిలగడదుంపను సాధారణంగా రుచికరమైన దుంపగా మాత్రమే చూస్తారు. కానీ ఇందులో విటమిన్ ఎ, బీటా కెరోటిన్, ఫైబర్, పొటాషియం, విటమిన్ సి వంటి పలు పోషకాలు సమృద్ధిగా ఉంటాయి. ముఖ్యంగా నారింజ రంగులో ఉండే చిలగడదుంపల్లో బీటా కెరోటిన్ అధికంగా ఉంటుంది. ఇది శరీరానికి అవసరమైనప్పుడు విటమిన్ ఎ గా మారుతుంది. అందుకే చిలగడదుంపను ఆహారంలో భాగంగా చేర్చుకోవడం వల్ల కంటి ఆరోగ్యం, రోగనిరోధక శక్తి, చర్మ ఆరోగ్యానికి ప్రయోజనం కలుగుతుంది. చిలగడదుంపలో ఉండే బీటా కెరోటిన్‌నే దాని అధిక విటమిన్ ఎ స్థాయికి ప్రధాన కారణంగా చెప్పవచ్చు. మధ్యస్థ పరిమాణంలో ఉండే ఒక చిలగడదుంపలో సుమారు 961 మైక్రోగ్రాముల ఆర్ఏఈ విటమిన్ ఎ లభిస్తుంది. ఇది చాలా మంది పెద్దలకు రోజువారీగా అవసరమైన మొత్తాన్ని మించిపోయే స్థాయి. అయితే చిలగడదు ంపలోని విటమిన్ ఎ నేరుగా లభించదు. ఇందులోని బీటా కెరోటిన్ శరీర అవసరాన్ని బట్టి విటమిన్ ఎగా మారుతుంది.



**రకాన్ని బట్టి మారే విటమిన్ ఎ..**

చిలగడదుంపల్లో ఉండే విటమిన్ ఎ పరిమాణం వాటి రకాన్ని బట్టి మారుతుంది. నారింజ రంగు చిలగడదుంపల్లో విటమిన్ ఎ అధికంగా ఉంటుంది. ఊదా రంగు చిలగడదుంపల్లో ఆంథోసయానిన్లు ఎక్కువగా ఉంటాయి కానీ విటమిన్ ఎ పరిమాణం నారింజ రకంతో పోలిస్తే తక్కువగా ఉంటుంది. తెలుపు రంగు చిలగడదుంపల్లో కెరోటనాయిడ్ పిగ్మెంట్లు చాలా తక్కువగా ఉండటం వల్ల విటమిన్ ఎ కూడా తక్కువగా ఉంటుంది. చిలగడదుంపల్లోని విటమిన్ ఎ కంటి ఆరోగ్యానికి ఉపయోగకరంగా ఉంటుంది. సాధారణ చూపుతోపాటు రాత్రి సమయంలో చూపు సరిగా ఉండేందుకు విటమిన్ ఎ అవసరం. కంటి ముందు భాగాన్ని రక్షించే కార్నియాను ఆరోగ్యంగా ఉంచడంలో కూడా ఇది కీలక పాత్ర పోషిస్తుంది. రెటీనాలో కాంతిని గుర్తించడంలో సహాయపడే రోడోప్సిన్ అనే పదార్థం ఏర్పడటానికి విటమిన్ ఎ అవసరం. విటమిన్ ఎ లోపిస్తే రాత్రి చూపు తగ్గే అవకాశం ఉంటుంది. రోగనిరోధక వ్యవస్థ సక్రమంగా పనిచేయడానికి కూడా విటమిన్ ఎ అవసరం. ఇది సహజ, అనుకూల రోగనిరోధక వ్యవస్థల పనితీరులో కీలకపాత్ర పోషిస్తుంది. విటమిన్ ఎ లోపం ఉంటే శ్వాసకోశ, జీర్ణవ్యవస్థకు సంబంధించిన ఇన్ఫెక్షన్ల ప్రమాదం పెరుగుతుంది. అందువల్ల పోషకాహారంలో భాగంగా చిలగడదుంపను కూడా అప్పుడప్పుడు చేర్చుకోవచ్చు.

**చర్మ ఆరోగ్యానికి..**

చర్మ ఆరోగ్యానికి కూడా చిలగడదుంపలోని విటమిన్ ఎ ఉపయోగపడుతుంది. చర్మ కణాల పెరుగుదల, మరమ్మత్తు ప్రక్రియల్లో విటమిన్ ఎ పాత్ర ఉంటుంది. విటమిన్ ఎ నుంచి ఏర్పడే రెటినాయిడ్లు చర్మ కణాల పెరుగుదలను నియంత్రించడంలో, చర్మ రక్షణ పొరను ఆరోగ్యంగా ఉంచడంలో సహాయ పడతాయి. విటమిన్ ఎ శరీరంలో రెటినో యిక్ యాసిడ్‌గా మారుతుంది. ఇది కణజాల అభివృద్ధి, అండాశయాల పనితీరుకు సంబంధించిన కొన్ని ప్రక్రియల్లో కీలకపాత్ర పోషిస్తుంది. చిలగడదుంపలోని బీటా కెరోటిన్‌తో పాటు ఇతర యాంటీఆక్సిడెంట్ సమ్మేళనాలు శరీరంలో ఆక్సిడేటివ్ స్ట్రెస్‌ను ఎదుర్కోవడంలో సహాయపడతాయి. కాలుష్యం, పర్యావరణ ప్రభావాలు వంటి కారణాలతో శరీరంలో ఆక్సిడేటివ్ స్ట్రెస్ పెరిగే పరిస్థితుల్లో పోషకాలు అధికంగా ఉన్న కూరగాయలను ఆహారంలో చేర్చుకోవడం ఉపయోగకరంగా ఉంటుంది. చిలగడదుంపలో బీటా కెరోటిన్ రూపంలో విటమిన్ ఎ ఉండటం వల్ల దీన్ని ఎక్కువగా తిన్నా విటమిన్ ఎ విషపూరితం కావడం చాలా అరుదుగా ఉంటుంది. శరీరం తన అవసరానికి అనుగుణంగా బీటా కెరోటిన్‌ను విటమిన్ ఎ గా మార్చుకుంటుంది. అయితే చిలగడదుంపను అధికంగా తీసుకుంటే ఇందులోని ఫైబర్ కారణంగా కొందరికి కడుపులో అసౌకర్యం లేదా జీర్ణ సమస్యలు వస్తాయి.

**వండే విధానం కూడా ముఖ్యమే..**

చిలగడదుంపలోని పోషకాలను కాపాడుకోవాలంటే వండే విధానం కూడా ముఖ్యం. ఉడికించడం, ఆవిరిపై ఉడికించడం, కాల్చడం వంటి పద్ధతులను ఉపయోగించవచ్చు. బీటా కెరోటిన్ శరీరంలో బాగా శోషణకు గురయ్యేందుకు చిలగడదుంపను కొద్దిగా ఆరోగ్యకరమైన కొవ్వులు ఉన్న ఆహారంతో కలిపి తీసుకోవడం కూడా ఉపయోగకరంగా ఉంటుంది. పిల్లలు, వృద్ధులు, శాకాహారులు, కూరగాయలను తక్కువగా తీసుకునేవారు తమ ఆహారంలో చిలగడదుంపను చేర్చుకోవచ్చు. ఉడికించిన చిలగడదుంప ఆరోగ్యకరమైన ఎంపికగా ఉంటుందని పోషకాహార నిపుణులు సూచిస్తున్నారు. ఎక్కువసేపు ఉడికించడం వల్ల దాని గ్లైసెమిక్ ఇండెక్స్ తగ్గే అవకాశం ఉండటంతోపాటు రెసిస్టెంట్ స్టార్చ్ పెరుగుతుంది. . ఇది పేగుల్లోని ప్రయోజనకరమైన బ్యాక్టీరియాకు మద్దతు ఇచ్చే ఒక రకమైన ఫైబర్‌గా పనిచేస్తుంది. చిలగడదుంపలో విటమిన్ ఎ అధికంగా ఉన్నప్పటికీ, దాన్ని సమతుల్య ఆహారంలో భాగంగా తీసుకోవడం ముఖ్యం. ముఖ్యంగా నారింజ రంగు చిలగడదుంపల్లో బీటా కెరోటిన్ అధికంగా ఉండటంతో విటమిన్ ఎ ప్రయోజనాలు ఎక్కువగా లభిస్తాయి. అయితే ఒక్క ఆహార పదార్థంపైనే ఆధారపడకుండా వివిధ రకాల కూరగాయలు, పండ్లు, ప్రొటీన్ ఆహారాలు, ఇతర పోషకాలను కూడా ఆహారంలో భాగం చేసుకోవడం ఆరోగ్యానికి మంచిదని నిపుణులు చెబుతున్నారు.

# ఈ మొక్కలు విషపూరితమైనవి కానీ మానవులకు
## ఔషధాలుగా పనిచేస్తాయి అధ్యయనంలో వెల్లడి

ప్రకృతిలోని కొన్ని మొక్కలు మనకు అందమైన పుష్పాలను అందించడమే కాకుండా, అత్యంత శక్తివంతమైన రసాయనాలను కూడా ఉత్పత్తి చేస్తాయి. అయితే అదే రసాయనాలు ఒకవైపు ప్రాణాంతక విషాలుగా పనిచేస్తే, మరోవైపు భవిష్యత్తులో కొత్త ఔషధాల తయారీకి ఉపయోగపడే అవకాశాలు కూడా ఉన్నాయి. వోల్ఫ్స్‌బేన్, లార్క్స్‌పర్ వంటి అత్యంత విషపూరిత పుష్పించే మొక్కలపై జరిగిన తాజా పరిశోధన ఈ విషయాన్ని మరోసారి వెలుగులోకి తెచ్చింది. వోల్ఫ్స్‌బేన్, లార్క్స్‌పర్ మొక్కల్లో డైటర్‌పెనాయిడ్ ఆల్కలాయిడ్స్ అనే సహజ రసాయనాలు ఉంటాయి. ఇవి మొక్కలను కీటకాలు, జంతువుల నుంచి రక్షించుకునేందుకు కోట్లాది సంవత్సరాలుగా పరిణామ క్రమంలో అభివృద్ధి చెందాయి. అయితే వీటిలోని కొన్ని రసాయనాలు చాలా తక్కువ మోతాదులోనే మన నాడీ వ్యవస్థపై ప్రభావం చూపిస్తాయి. శరీరంలో తిమ్మిరి, గుండె కొట్టుకునే తీరులో మార్పులు, పక్షవాతం వంటి తీవ్రమైన సమస్యలకు దారి తీయడంతోపాటు, అధిక మోతాదులో ప్రాణాంతకంగా మారే ప్రమాదం ఉంటుంది.

**కీలకమైన ఔషధాలకు మార్గం..**

అయితే ఈ విషపూరిత రసాయనాలే భవిష్యత్తు లో కీలకమైన ఔషధాలకు మార్గం చూపిస్తాయని శాస్త్రవేత్తలు భావిస్తున్నారు. ఇటీవల మాలిక్యులార్ ప్లాంట్ జర్నల్‌లో ప్రచురితమైన ఒక అధ్యయనంలో పరిశోధకులు ఈ మొక్కలు సంక్లిష్టమైన రసాయనాలను ఎలా తయారు చేసుకుంటాయో అర్థం చేసుకునే ప్రయత్నం చేశారు. ఇందుకోసం వోల్ఫ్స్‌బేన్, లార్క్స్‌పర్‌కు చెందిన పలు జాతులను పరిశీలించి, ఈ రసాయనాల తయారీలో కీలకంగా పనిచేసే జన్యువులను గుర్తించారు. పరిశోధకులు వేలాది జన్యువులను విశ్లేషించిన అనంతరం, ఈ రసాయనాల తయారీ ప్రక్రియలో ముఖ్యమైన ఆరు ఎంజైమ్‌లను గుర్తించారు. ఆ తర్వాత వాటికి సంబంధించిన జన్యు సమాచారాన్ని పొగాకు మొక్కల్లో ప్రవేశపెట్టారు. ఫలితంగా ఆ మార్పులు చేసిన పొగాకు మొక్కలు అటిసినియం అనే సమ్మేళనాన్ని ఉత్పత్తి చేయగలిగాయి. ఇది డైటర్‌పెనాయిడ్ ఆల్కలాయిడ్స్ కుటుంబానికి చెందిన ముఖ్యమైన సమ్మేళనాల్లో ఒకటి.



**మెరుగైన ఫలితాలు..**

ఈ పరిశోధనలోని ముఖ్యమైన అంశం ఏంటంటే.. ప్రకృతిలోని అత్యంత విషపూరితమైన మొక్కలపై మాత్రమే ఆధారపడకుండా, వాటి రసాయనాలను తయారు చేసే ప్రక్రియలో కొంత భాగాన్ని ప్రయోగశాల స్థాయిలో పునరావృతం చేయగలమని శాస్త్రవేత్తలు నిరూపించారు. భవిష్యత్తులో ఈ విధానం ద్వారా అరుదైన సమ్మేళనాలను ఎక్కువ పరిమాణంలో పరిశీలించడం, వాటి ఔషధ సామర్థ్యాన్ని అధ్యయనం చేయడం సులభమయ్యే అవకాశం ఉంటుంది. ఈ రసాయన కుటుంబానికి చెందిన కొన్ని సమ్మేళనాలు ఇప్పటికే ప్రయోగశాల పరిశోధనల్లో వివిధ జీవసంబంధిత ప్రభావాలను చూపించాయి. ముఖ్యంగా నొప్పిని తగ్గించే కొత్త రకాల ఔషధాల అభివృద్ధికి ఇవి ఉపయోగపడే అవకాశం ఉందని పరిశోధకులు భావిస్తున్నారు. అలాగే మలేరియాకు కారణమయ్యే పరాన్నజీవిపై కొన్ని సమ్మేళనాలు ప్రభావం చూపినట్లు అధ్యయనాలు సూచిస్తున్నాయి. క్యాన్సర్ కణాల పెరుగుదలను నియంత్రించడంలో లేదా భవిష్యత్తు క్యాన్సర్ చికిత్సలకు సహాయపడే మార్గాలను అభివృద్ధి చేయడంలో కూడా వీటిని పరిశీలిస్తున్నారు. వైద్య రంగంతో పాటు వ్యవసాయంలోనూ వీటి ఉపయోగంపై పరిశోధనలు జరుగుతున్నాయి. ఈ సహజ రసాయనాలను ఆధారంగా చేసుకుని మరింత సురక్షితమైన, సమర్థవంతమైన కీటక నియంత్రణ ఉత్పత్తులను అభివృద్ధి చేసే అవకాశం ఉందని శాస్త్రవేత్తలు భావిస్తున్నారు. మొక్కలు ప్రకృతిలోనే వేలాది సంక్లిష్టమైన రసాయనాలను తయారు చేసే సామర్థ్యాన్ని కలిగి ఉంటాయి. వాటిలో కొన్ని మనుషులకు విషపూరితమైనప్పటికీ, సరైన శాస్త్రీయ పరిశోధనతో వాటి లక్షణాలను అర్థం చేసుకుంటే విలువైన ఔషధ సమ్మేళనాలుగా మారే అవకాశం ఉంటుంది.

**విషపూరిత మొక్కలతో ఔషధాలు సాధ్యమే..**

ఇప్పటికే మనం ఉపయోగిస్తున్న అనేక ఔషధాలకు మొక్కలే ప్రత్యక్షంగా లేదా పరోక్షంగా ప్రేరణగా నిలిచాయి. అయితే ఈ పరిశోధన ఆధారంగా వెంటనే కొత్త మందులు అందుబాటులోకి వస్తాయని భావించకూడదు. ఇది ఇంకా ప్రారంభ దశలో ఉన్న పరిశోధన మాత్రమే. ఈ మొక్కలు ఇలాంటి సంక్లిష్ట రసాయనాలను ఎలా తయారు చేస్తాయో పూర్తిగా అర్థం చేసుకోవడానికి మరింత అధ్యయనం అవసరం. అలాగే అవి మానవ శరీరంపై ఎలా పనిచేస్తాయి, ఎంత మోతాదులో సురక్షితంగా ఉంటాయి, నిజంగా ఔషధంగా ఎంత ప్రభావవంతంగా ఉంటాయి అనే విషయాలను నిర్ధారించాల్సి ఉంటుంది. కొత్త ఔషధం ప్రజలకు అందుబాటులోకి రావడానికి ముందు ప్రయోగశాల పరిశోధనలు, జంతు అధ్యయనాలు, క్లినికల్ ట్రయల్స్ వంటి అనేక దశలను దాటాల్సి ఉంటుంది. అత్యంత విషపూరితమైన మొక్కల నుంచి కూడా భవిష్యత్తులో ఉపయోగపడే ఔషధాల కోసం విలువైన రసాయనాలను కనుగొనవచ్చని ఈ పరిశోధన మరోసారి నిరూపిస్తోంది. ప్రకృతిలో ప్రమాదకరమైనదిగా కనిపించే ఒక పదార్థం, శాస్త్రీయంగా అర్థం చేసుకుని నియంత్రిత విధానంలో ఉపయోగించినప్పుడు, మానవ ఆరోగ్యానికి కొత్త అవకాశాలను అందించే వనరుగా మారే అవకాశం ఉంటుంది.

# బూడిద గుమ్మడికాయ ప్రయోజనాలు
## రోజూ తీసుకుంటే ఎన్నో లాభాలు

బూడిద గుమ్మడికాయను ఆష్ గోర్డ్, వింటర్ మెలన్ అని కూడా పిలుస్తారు. ఇందులో నీటి శాతం ఎక్కువగా ఉండటంతో పాటు తక్కువ కేలరీలు, పలు పోషకాలు ఉంటాయి. అందుకే ఆరోగ్యకరమైన ఆహారంలో దీనిని చేర్చుకోవచ్చు. బూడిద గుమ్మడికాయను ప్రధానంగా జ్యూస్ రూపంలో పరగడుపున, లేదా వంటకాల్లో కూరలు, సాంబార్, వడియాలు, హల్వా లాగా తయారు చేసుకుని తీసుకుంటారు. బరువు నియంత్రణకు ఉపయోగకరంఆరోగ్య నిపుణుల ప్రకారం.. బూడిద గుమ్మడికాయలో కేలరీలు తక్కువగా ఉండటంతో బరువునియంత్రిం చుకోవాలనుకునేవారికి ఇది మంచి ఎంపిక. కూరగా లేదా సూప్ రూపం లో తీసుకుంటే కడుపు నిండిన భావన కలగవచ్చు. శరీరానికి హైడ్రేషన్ఇందులో నీటి శాతం అధికంగా ఉంటుంది. ముఖ్యంగా వేడి వాతావరణంలో శరీరానికి ద్రవాలను అందిం చడంలో ఇది సహాయపడుతుంది. జీర్ణక్రియకు మేలుబూడిద గుమ్మడికాయలో కొంత ఫైబర్ ఉంటుంది. దీన్ని సమతుల్య ఆహారంలో భాగంగా తీసుకోవడం జీర్ణవ్యవస్థ ఆరోగ్యానికి ఉపయోగపడుతుంది. మలబద్ధకం సమస్యను తగ్గించడంలో కూడా ఆహారంలోని ఫైబర్ సహాయపడుతుంది.




గుండె ఆరోగ్యానికితక్కువ కేలరీలు, కొవ్వు ఉండే ఈ కూరగాయను సమతుల్య ఆహారంలో చేర్చుకోవడం గుండె ఆరోగ్యానికి అనుకూలమైన ఆహారపు అలవాట్లలో ఒకటిగా ఉంటుంది. రోగనిరోధక శక్తికిబూడిద గుమ్మడికాయలో విటమిన్ సి సహా కొన్ని విటమిన్లు, ఖనిజాలు ఉంటాయి. ఇవి శరీరానికి అవసరమైన పోషకాలను అందించడంలో భాగస్వామ్యం చేస్తాయి. శరీరానికి తేలికైన ఆహారం తక్కువ కేలరీలు, అధిక నీటి శాతం కారణంగా బూడిద గుమ్మడికాయ తేలికగా ఉండే కూరగాయగా పరిగణించవచ్చు. వృద్ధులు, తేలికపాటి ఆహారం కోరుకునేవారు దీనిని వివిధ రకాలుగా వండుకుని తినవచ్చు.

ఎలా తీసుకుంటే మంచిది?బూడిద గుమ్మడికాయను కూర, పప్పు, సూప్ వంటి రూపాల్లో తీసుకోవచ్చు. అయితే అధికంగా ఉప్పు, నూనె లేదా చక్కెర కలిపి తీసుకోవడం కంటే తక్కువ నూనెతో వండుకుని తినడం మంచిది. బూడిద గుమ్మడికాయ ఆరోగ్యకరమైన కూరగాయ అయినప్పటికీ, ఆరోగ్య సమస్యలు ఉన్నవారు ఆహారంలో మార్పులు చేసుకునే ముందు వైద్యులు లేదా పోషకాహార నిపుణుల సలహా తీసుకోవడం మంచిది.

# వర్షాకాలంలో ఇంట్లో క్రిములు పెరగకుండా ఉండాలంటే
## ఈ చిట్కాలు పాటించండి

వర్షాకాలంలో వాతావరణంలో తేమ పెరగడంతో ఇళ్లలో బూజు, బ్యాక్టీరియా, ఇతర సూక్ష్మజీవులు పెరిగే అవకాశం ఉంటుంది. ముఖ్యంగా వంటగది, బాత్రూమ్, సింక్ వంటి తడి ప్రదేశాల్లో వీటి ప్రభావం ఎక్కువగా ఉంటుంది. అందుకే ఇంటిని శుభ్రంగా, పొడిగా, గాలి బాగా ప్రసరించేలా ఉంచడం చాలా ముఖ్యం. తరచుగా తాకే ప్రదేశాలను శుభ్రం చేయండితలుపుల హ్యాండిల్స్, లైట్ స్విచ్‌లు, టేబుళ్లు వంటి వాటిని క్రమం తప్పకుండా శుభ్రం చేయాలి. వీటిపై దుమ్ము, మురికి పేరుకుపోకుండా సబ్బు నీరు లేదా ఇంట్లో ఉపయోగించే సర్ఫేస్ క్లీనర్‌తో తుడవచ్చు.

వంటగదిపై ప్రత్యేక శ్రద్ధవంటగదిలోని సింక్, కౌంటర్లు, స్టవ్ వంటి ప్రదేశాలను రోజూ శుభ్రం చేయడం మంచిది.




వాడిన పాత్రలను ఎక్కువసేపు అలాగే ఉంచకుండా వెంటనే కడగాలి. గిన్నెలు తుడిచే గుడ్డలు, స్పాంజ్‌లను తడిగా వదిలేయకుండా కడిగి, నీటిని పిండేసి గాలి తగిలే ప్రదేశంలో ఆరబెట్టాలి. పచ్చి మాంసం, కూరగాయల కోసం వేర్వేరు కటింగ్ బోర్డులు ఉపయోగిస్తే ఆహారంలో సూక్ష్మజీవులు వ్యాపించే ప్రమాదాన్ని తగ్గించవచ్చు.బాత్రూమ్‌ను పొడిగా ఉంచండి

వర్షాకాలంలో బాత్రూమ్‌లో తేమ పెరగడంతో బూజు ఏర్పడే అవకాశం ఉంటుంది. స్నానం చేసిన తర్వాత నేలపై ఉన్న నీటిని వీలైనంత త్వరగా తుడవాలి. బాత్రూమ్‌లో గాలి, వెలుతురు బాగా వచ్చేలా చూసుకోవాలి. టాయిలెట్, సింక్, నేల వంటి ప్రదేశాలను క్రమం తప్పకుండా శుభ్రం చేయాలి.

ఇంట్లో దుమ్ము పేరుకుపోకుండా చూసుకోండి కిటికీలు, ఫర్నిచర్, అల్మారాలు, షెల్ఫ్‌లపై దుమ్ము పేరుకుపోకుండా క్రమం తప్పకుండా శుభ్రం చేయాలి. ముందుగా పైభాగాల్లోని దుమ్మును తొలగించి, ఆ తర్వాత వాక్యూమ్ చేయడం లేదా ఊడవడం, చివరగా నేలను తుడవడం మంచిది. ఇలా చేయడం వల్ల ఇంట్లో దుమ్ము, అలర్జీ కారకాలు తగ్గించుకోవచ్చు.

# తెలంగాణ ప్రాజెక్టుల అనుమతుల రద్దు

## కుట్రను అడ్డుకోవాలి మాజీ ఎంపీ బోయినపల్లి

**రాజన్న సిరిసిల్ల :** తెలంగాణ ప్రాజెక్టుల అనుమతుల రద్దు కుట్రను అడ్డుకోవాలని, జీఆర్ఎంబీ ఎజెండా నుంచి అంశాన్ని వెంటనే తొలగించాలని బీఆర్ఎస్ మాజీ ఎంపీ బోయినపల్లి వినోద్‌కుమార్( డిమాండ్ చేశారు. తెలంగాణ హక్కులపై భంగం కలుగుతుంటే బీజేపీ, కాంగ్రెస్ ఎంపీలు మౌనంగా ఎందుకుంటున్నారని ప్రశ్నించారు. సిరిసిల్ల జిల్లా ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలోని బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు తోట ఆగయ్య నివాసంలో ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ నెల 18న హైదరాబాద్‌లో జరగనున్న గోదావరి రివర్ మేనేజ్‌మెంట్ బోర్డు ఎజెండా నుంచి తెలంగాణ ప్రాజెక్టుల అనుమతుల రద్దుకు సంబంధించిన అంశాన్ని వెంటనే తొలగించాలని డిమాండ్ చేశారు. తెలంగాణలోని పలు ప్రాజెక్టుల అనుమతులను రద్దు చేయాలని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వానికి ప్రతిపాదించడం, ఆ అంశాన్ని జీఆర్ఎంబీ సమావేశం ఎజెండాలో చేర్చడం తీవ్ర ఆందోళన



కలిగించే విషయమని వినోద్‌కుమార్ అన్నారు. ప్రాజెక్టుల అనుమతులు రద్దు చేస్తే తెలంగాణ రైతాంగం, సాగునీటి రంగం, రాష్ట్ర భవిష్యత్‌పై తీవ్ర ప్రతికూల ప్రభావం పడే ప్రమాదం ఉందని పేర్కొన్నారు. తెలంగాణ ఎంపీలందరూ వెంటనే ఢిల్లీకి వెళ్లి ప్రధానమంత్రి నరేంద్ర మోదీని కలిసి , తెలంగాణ ప్రాజెక్టుల అనుమతుల రద్దు అంశాన్ని తొలగించేలా ఒత్తిడి తీసుకురావా లని డిమాండ్ చేశారు. పార్లమెంట్ వేదికగా కూడా ఈ అంశంపై తెలంగాణ తరపున గట్టి గా పోరాడాలని కోరారు. బీజేపీ రాష్ట్ర అధ్య క్షుడిపై విమర్శలు జీఆర్ఎంబీ బీఆర్ఎస్ పార్టీ బహిష్కరించాలని కోరుతోందంటూ బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్ రావు ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని వినోద్‌కుమార్ విమర్శించారు. జీఆర్ఎంబీ సమావేశాన్ని బహిష్కరించాలన్నది బీఆర్ఎస్ పార్టీ డిమాండ్ కాదని స్పష్టం చేశారు. తెలంగాణ ప్రాజెక్టుల అనుమతులను రద్దు చేస్తే రాష్ట్రంలో తీవ్ర విపత్కర పరిస్థితులు తలెత్తే ప్రమాదం ఉందని వినోద్‌కుమార్ హెచ్చరించారు.

ఈ సమావేశంలో బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు తోట ఆగయ్య , రాష్ట్ర మాజీ చైర్మన్ గూడూరి ప్రవీ ణ్, సెస్ డైరెక్టర్ కృష్ణ హరి, పీఏసీఎస్ చైర్మన్ కృష్ణారెడ్డి, సర్పంచ్ నర్సింహులు, సీనియర్ నాయకులు రాఘవ రెడ్డి, రాజిరెడ్డి, నర్సిం హారెడ్డి , కిషన్, జక్కుల నాగరాజు, మురళి పాల్గొన్నారు.

## రేవంత్ రెడ్డి గురించి ఉన్నదే మాట్లాడా

## ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి



అనవసరంగా కాంగ్రెస్‌లో చేరాను.. 6 నెలల్లో బాన్సువాడలో పెండింగ్ సమస్యలు తీరుస్తానని రేవంత్ రెడ్డి చెబితేనే జాతీయ కండువా కప్పుకున్నానంటూ బాన్సువాడ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి వ్యాఖ్యలు చేసిన విషయం తెలిసిందే. తాజాగా ఓ సమావే శంలో మరో సారి రేవంత్ గురించి పోచారం చేసిన కామెంట్స్ వైరల్ అవుతున్నాయి.

రేవంత్ రెడ్డి గురించి ఉన్నదే మాట్లాడా.. అందులో రహస్యమేం లేదు.. నా ప్రజల కోసం నా జీవితం.. ప్రజల సంక్షేమం కోసమే నా ఆలోచన. కార్యకర్త బాధలను తీర్చాలనేదే నా ఆలోచన. దాని కనుగుణంగా నేను పని చేయాల్సి వస్తుంది తప్పితే.. నేను ప్రజల కోసం పార్టీ మారాను.. డబ్బుల కోసం కాదు నాకు ఎవరూ డబ్బులు ఇవ్వలేదు, నేను డబ్బులకు అమ్ముడుపోయే వ్యక్తిని కాదు.. నాకు ఎలాంటి స్వార్థం లేదన్నారు పోచారం.

స్వార్థమనేది ఉంటే నేను రాజకీయం వదులుకుంటా.. కానీ ఇటువంటి దౌర్భాగ్యం పని నేను చేయను. పోచారం శ్రీనివాస్ రెడ్డి ముఖ్యమంత్రిని ఉత్తగనే కలిసిండా.. ఆయనకేదో స్వార్థం ఉందా.. అని రోజూ అంటరు. ఒకటి చెప్పండి ఏదైనా స్వార్థం ఉంటే నాకేమైనా డబ్బులు ఇచ్చిర్రా.. నేనేమైనా అమ్ముడుపోయిన్నా. అదే విషయం తెలియడానికి మాట్లాడినా.. వాస్తవం చెప్పాలంటే ఈ ఫంక్షన్ హాల్ ఇచ్చిర్రు. చెప్పాల్సి వస్తది.. అన్నంపెట్టినోడిని మరుస్తమా.. ఈ ఫంక్షన్ హాల్ కేసీఆర్ వల్ల వచ్చింది.. చెప్పొద్దా నా ప్రజల కోసం, నియోజకవర్గ అభివృద్ధి కోసం ఏదైనా చేస్తా.. అంటూ చెప్పుకొచ్చారు.

# కొడంగల్ ఎత్తిపోతల పథకంలో అవకతవకలపై

## లోకాయుక్తకు బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యేల ఫిర్యాదు

**నారాయణపేట :** నారాయణ పేట, వికారాబాద్ జిల్లాల పరిధిలో చేపడుతున్న మక్తల్‌పథకంలో జరుగుతున్న అవకతవకలపై సమగ్ర విచారణ చేపట్టాలని కోరుతూ బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యేలు గురువారం లోకాయుక్తకు ఫిర్యా దు చేశారుబాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని బీఆర్ఎస్ నారాయణ పేట జిల్లా అధ్యక్షులు , మాజీ ఎమ్మెల్యే ఎస్.రాజేందర్ రెడ్డి, మక్తల్ మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి, కొడంగల్ మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డి లోకాయుక్తకు ఫిర్యాదు చేశారు. మాజీ ఎమ్మెల్యే ఎస్.రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ మక్తల్–నారాయణపేట–కొడంగల్ ఎత్తిపోతల పథకంలో నారాయణ పేట మండలం పేరపల్ల గ్రామ శివారులో చేపట్టిన భూముల సేకరణలో పెద్ద ఎత్తున అక్రమాలు చోటు చేసుకున్నట్లు ఆరోపించారు. నకిలీ పాస్‌బుక్ లతో నష్ట పరిహారాన్ని కాజేసేందుకు కాంగ్రెస్ నాయకులు పన్నాగం పన్నారని విమర్శించారు. పేరపల్ల శివారు




లోని జయమ్మ చెరువులో నీరు నిల్వ చేయడం వల్ల కొంత మంది రైతులకు సంబంధించి భూములు కొల్పోకున్న, భూములు కోల్పోతున్నట్లు పేర్కొనడం, సర్వే నంబర్లూ ఒక చోట ఉంటే భూములు ఒక చోట ఉన్నట్లు అధికారులు చెప్పడం రైతులను అయోమయానికి గురి చేస్తుందన్నారు. ప్రభుత్వ నిధులు దుర్వినియోగం కాకుండా, ప్రాజెక్టు పనుల్లో పారదర్శకత ఉండేలా చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు.

విచారణలో అవినీతి, అక్రమాలు, నిబంధనల ఉల్లంఘనలు తేలితే సంబంధిత అధికారులపై, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని లోకాయుక్తను కోరినట్లు ఆయన తెలిపారు. ప్రజలకు సాగునీరు అందించాలనే లక్ష్యంతో చేపట్టిన ఈ ప్రాజెక్టులో ప్రతి రూపాయి ప్రజాధనం సక్రమంగా వినియోగించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. లోకాయుక్త విచారణ ద్వారా వాస్తవాలు వెలుగులోకి వస్తాయని పేర్కొన్నారు.

## యూనిటీ మాల్ ఒప్పందంపై విచారణ

## జరగాలి ఎంపీ రఘునందన్ రావు

**ఢిల్లీ:** తెలంగాణలో ప్రజల సొమ్ము దోచుకోవడంలో కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు పోటీ పడుతున్నాయని బీజేపీ ఎంపీ రఘునందన్ రావు ఆరోపించారు. బీఆర్ఎస్ పదేళ్ల అవినీతిని మించి కాంగ్రెస్ దోచుకోవాలని చూస్తోందని విమర్శించారు. ఈ రెండు పార్టీలు ఒకే నాణేనికి ఇరువైపులా ఉన్నటువంటివని ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా యూనిటీ మాల్ పేరుతో జరిగిన ఒప్పందంపై సమగ్ర విచారణ జరపాలని ఎంపీ డిమాండ్ చేశారు. కేంద్రం ఇచ్చిన రూ.202 కోట్లతో యూనిటీ మాల్ నిర్మించాలని నిర్ణయించారని ఎంపీ రఘునందర్ రావు అన్నారు. అందుకు తెలంగాణ ప్రభుత్వం ఆరు ఎకరాలకు పైగా భూమి ఇచ్చిందన్నారు. అయితే, ఈ ఒప్పందంలో అవినీతి జరిగిందన్న బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ చేసిన ఆరోపణలపై విచారణ జరగాలని ఎంపీ రఘునందన్ రావు స్పష్టం చేశారు. కేటీఆర్ తప్పు చేస్తే విచారణ జరిగినప్పుడు, కాంగ్రెస్ తప్పు చేస్తే విచారణ ఎందుకు ఉండకూడదని ప్రశ్నించారు. 2018లో బీఆర్ఎస్ హయాంలో 10 ఎకరాల భూమిని ప్రైవేట్ సంస్థకు కేటాయించారని, దానిపైనా విచారణ జరగాలన్నారు. ఈ రెండు భూకేటాయింపు ఒప్పందాలపై సమగ్ర



స్థితో దర్యాప్తు జరపాలని రఘునందన్ డిమాండ్ చేశారు. యూనిటీ మాల్, గత బీఆర్ఎస్ భూకేటాయింపులపై కేంద్ర దర్యాప్తు సంస్థలతో విచారణ కోరుతూ కేంద్ర విజిలెన్స్ కమిషన్‌కు ఫిర్యాదు చేస్తున్నట్లు ఎంపీ చెప్పుకొచ్చారు. అలాగే, కాళేశ్వరం ప్రాజెక్టుపై డీపీఆర్ నుంచి చివరి చెల్లింపు వరకు సీబీఐ విచారణ జరపాలన్నారు. కేవలం మూడు బ్యారేజీలపై కాకుండా మొత్తం ప్రాజెక్టుపై దర్యాప్తు చేయాలన్నారు. కాళేశ్వరం మొత్తం ప్రాజెక్టుపై విచారణ జరిపించాలని కేంద్రానికి సీఎం రేవంత్ రెడ్డి లేఖ రాయాలని ఎంపీ సూచించారు. దానిపై కేంద్ర హోంమంత్రిని కలిసి దర్యాప్తు జరిగేలా కృషి చేస్తానని పేర్కొన్నారు. మరోవైపు, రింగ్ రోడ్డు, ఫార్ములా–ఈ రేస్, కాళేశ్వరం అంశాల్లో కాంగ్రెస్ ప్రభుత్వం మాట మార్చిందని ఎంపీ మండిపడ్డారు.

## మహబూబాబాద్ జిల్లాలో రైలు ఢీకొని టీచర్ మృతి



**మహబూబాబాద్:** మహబూబాబాద్ జిల్లాలోవిషాదం చోటు చేసుకుంది. పుష్‌పుల్ రైలు ఢీకొనిఉపాధ్యాయుడు దుర్మరణంచెందాడు. వివరాల్లోకి వెళ్తే.. మైనార్టీ గురుకుల పాఠశాలలో మ్యాథ్స్ టీచర్‌గా పని చేస్తున్న ఎండీ గౌస్‌మియా మహబూబాద్ రైల్వే స్టేషన్‌లో పట్టాలు దాటుతుండగా రైలు ఢీకొని అక్కడికక్కడే మృతి చెందాడు.

సమాచారం అందు కున్న రైల్వే పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని మృతదేహాన్ని పోస్ట్‌మార్టం నిమిత్తం ప్రభుత్వ దవాఖానకు తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. గౌస్‌మియా మృతిపట్ల పలువురు సంతాపం తెలిపారు.

# బీఆర్ఎస్ మాజీ మంత్రిని అడ్డుకున్న ఏపీ పోలీసులు

## పోతిరెడ్డిపాడుకు వెళ్తుండగా ఘటనా

**మహబూబ్‌నగర్ :** తెలంగాణ ప్రభుత్వ వైఫల్యాన్ని ఎండగట్టేందుకు నంద్యాల జిల్లా పోతిరెడ్డిపాడు కు బయలుదేరిన బీఆర్ఎస్ ( మాజీ మంత్రి నిరంజన్ రెడని ఏపీ పోలీసులు అడ్డుకున్నారు. జూపాడు బంగ్లా నేషనల్ హైవే వద్ద కారును అడ్డుకుని పోతిరెడ్డిపాడుకు వెళ్లేందుకు అనుమతులు లేవని నిలిపివేశారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి మీడియాతో మాట్లాడుతూ తెలంగాణ నీళ్లను ఏపీకి దోచిపెట్టే బానిస ప్రభుత్వం తెలంగాణలో ప్రాజెక్ట్ మీద పోతిరెడ్డిపాడు హెడ్ రెగ్యులేటర్ చూద్దామని వచ్చాం. ఏపీ లో కూడా పంటలు పండాలి. అభ్యంతరం లేదు. కృష్ణానదిలో పోతిరెడ్డిపాడు ద్వారా నీళ్లు తీసుకుంటున్నారు. గ్రావిటీతో నాలుగైదు టీఎంసీలను రోజు తీసుకుంటున్నారని ఆరోపిం చారు. పోతిరెడ్డి



పాడు వద్ద 802 మీటర్లు అడుగునా నీళ్లుంటే తెలంగాణ వైపు మోటార్లతో ఎత్తిపోయాల్సి ఉండగా ప్రభుత్వం మొద్దు నిద్ర పోతుందని విమర్శించారు. 162 కిలోమీటర్ల పొడవు ఉండే కాలువలో 102 కిలోమీటర్ల దూరం నీళ్లు వెళ్లలేదని పేర్కొన్నారు. ప్రజలకు వాస్తవాలు దాచిపెడుతున్నారని ప్రభుత్వంపై విరుచుకుపడ్డారు. బీఆర్ఎస్ హయాంలో శ్రీశైలంలో వంద టీఎంసీలు నీళ్లు ఉన్నపుడు కూడా నలభై టీఎంసీల నీటిని రైతులకు అందించామని వెల్లడించారు. ఏపీ పోలీసులు బీఆర్ఎస్ నాయకులు అడ్డుకోవడాన్ని తీవ్రంగా ఖండించారు. పాలమూరు జిల్లాకు నీళ్లు దక్కకుండా చేస్తున్నారని, జిల్లా ఎమ్మెల్యేలు, మంత్రులు బాధ్యత లేకుండా ప్రవర్తిసున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.

### క్యాబ్ డ్రైవర్లు పాలిట శాపంగా మారిన ఇందిరమ్మ ఇళ్ల బిల్లు కేటాయింపులు

ఇందిరమ్మ ఇళ్ల బిల్లు కేటాయింపు లులబ్ధిదారుల పాలిట శాపంగా మారింది. జీవనోపాధి కోసం క్యాబ్‌లు, మినీ వ్యాన్లు నడుపుతూ, ఉండేందుకు ఇళ్లు లేక ఇందిరమ్మ ఇల్లు కోసం పలువురు క్యాబ్ డ్రైవరు దరఖాస్తు చేసుకున్నారు. దరఖాస్తు సమ యంలో వారిని అర్హులుగా నిర్ధారించిన కేద్ర ప్రభుత్వం తీరా ఇల్లు నిర్మించుకున్నాక బిల్లు మంజూరు చేసే సమయంలో అనర్హులుగా గుర్తిస్తున్నది. క్యాబ్ డ్రైవర్లను కారు ఓనర్లుగా చూపుతూ బిల్లు మంజూరు చేసేందుకు కేంద్ర ప్రభుత్వం నిరాకరిస్తున్నది. కారు అమ్మేసినా అందని బిల్లులు అందక పోవడంతో లబ్ధిదారులు ఆందోళన చెందుతున్నారు.

వారికి నాలుగు చక్రాల వాహనం ఉందని, వారు పేదవారు కాదని బిల్లు చెల్లింపులో మెలికలు పెడుతున్నది. దీంతో వాహనం అమ్మేసి కొందరు, ఇతరుల పేర్లపై బదిలీ చేసి మరి కొందరు అఫిడవిట్లు సమర్పించినా ఫలితం దక్కకకపోవడంతో ఇబ్బందులు పడుతున్నారు. దాదాపు 20 వేల మంది లబ్ధిదారులు




ఇదే జాబితాలో బిల్లు రాక ఇబ్బంది పడుతున్నారు. దరఖాస్తు చేసుకునేటప్పుడు అర్హత ఉందంటేనే అప్పు చేసి ఇల్లు కట్టుకున్నామని, ఇప్పుడు అర్హులు కాదని బిల్లులు ఆపేస్తే తమ పరిస్థితి ఏంటని లబ్ధిదారుల ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

# ముఖంపై యాసిడ్ పోస్తా లేదా చంపేస్తా

## యువతిపై యువకుడి వేధింపులు

**హైదరాబాద్:** నిశ్చితార్థం రద్దు చేసుకుందని యువతిపై కక్షపెంచుకున్న యువకుడు మొహంపై యాసిడ్ పోస్తా.. లేదా చంపేస్తా అని బెదరింపులకు పాల్పడిన వ్యక్తిపై పోలీసులు కేసు నమోదు చేశారు. వివరాల్లోకి వెళ్తే. .ఓ యువతి (33)హైదరాబాద్--వనస్థలిపురంలో ఉంటూ ఓ బీమా కంపెనీలో డిప్యూటీ మేనేజర్‌గా విధులు నిర్వహిస్తున్నది. ఆమెకు తిరుపతికి చెందిన అంబావారి వంశీ అనే యువకుడు డేటింగ్ యాప్ ద్వారా యువతికి దగ్గరయ్యాడు. తాను రొమ్ము క్యాన్సర్‌కు విరుగుడు ఔషధాలు కనిపెట్టేందుకు అమెరి



కాలో సాఫ్ట్‌వేర్ కంపెనీ పెట్టాలని, డబ్బులు కావాలని నమ్మించి రూ.15 లక్షలు తీసుకున్నాడు. ఈ ఏడాది ఏప్రిల్ నెలలో వీరిద్దరికీ నిశ్చితార్థం జరగగా, కట్నం మొత్తం అడ్వాన్స్‌గా చెల్లించాలని వంశీ యువతిని వేధించడం మొదలుపెట్టాడు. ఈ విషయం తన కుటుంబ సభ్యులకు చెప్పి యువతి నిశ్చితార్థం రద్దు చేసుకుంది. దీంతో వంశీ నిశ్చితార్థం రద్దు చేసుకుందని కోపంతో, ఆమె డ్రగ్స్‌కు బానిసైందని, ఆమె తమ్ముడు ఉగ్రవాదులకు డబ్బులు సమకూరు స్తాడని యువతి ఆఫీసుకు మెయిల్స్ పంపడం మొదలుపెట్టాడు. అంతేకాకుండా, బయట కనిపిస్తే యాసిడ్ పోస్తానని లేదా చంపేస్తానని బెదిరించడంతో సదరు యువతి భయపడి ఇంట్లోనే ఉంటున్నది. జూన్ నెలలో పోలీసుల కు ఫిర్యాదు చేసినా వేధింపులు ఆగలేదని యువతి వాపోయింది. కాగా, ఈ నెల 4వ తేదీన యువతి తనను బెదిరిస్తుందని వంశీ తిరుపతి పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయడ ంతో యువతిపై తిరుపతి పోలీసులు కేసు నమోదు చేశారు. తన వాదన వినకుండానే తిరుపతి పోలీసులు తనపై కేసు నమోదు చేశారని, 5వ తేదీన వనస్థలిపురంలోయువతి ఫిర్యాదు చేసిం

# భక్తులకు అలర్ట్ ఇంద్రకీలాద్రిపై
## కొత్త భద్రతా నిబంధనలు

**విజయవాడ:** ప్రసిద్ధ పుణ్యక్షేత్రం ఇంద్రకీలాద్రిపై వెలసిన కనకదుర్గమ్మ ఆలయంలో భక్తులకు కొత్త భద్రతా నిబంధనలను ఆలయ అధికారులు అమలులోకి తీసుకొచ్చారు. ఆలయ ప్రాంగణంలోకి మొబైల్ ఫోన్లపై పూర్తి స్థాయిలో నిషేధిస్తూ నిర్ణయం తీసుకున్నారు. స్కానింగ్ పాయింట్ వద్ద కొత్త భద్రతా గేట్ ఏర్పాటు చేశారు. స్కానింగ్ తర్వాత మొబైల్ ఫోన్ లోపలికి వెళ్లకుండా కఠినంగా తనిఖీలు చేయనున్నారు. ఈ నిబంధనల ప్రకారం, క్యూ లైన్లలోకి వెళ్లే ముందే ఫోన్లను డిపాజిట్ చేయాల్సి ఉంటుంది. మొబైల్ ఫోన్ల కోసం ప్రత్యేక డిపాజిట్ కౌంటర్లను ఏర్పాటు చేశారు. భద్రతా తనిఖీలను కట్టుదిట్టం చేయాలని ఆలయ ఈవో శీనా నాయక్ ఆదేశాలు జారీ చేశారు.హోంగార్డులు, అజైల్ సెక్యూరిటీ సిబ్బందితో పటిష్ఠమైన భద్రతను కల్పించను




న్నట్లు ఆలయ అధికారులు తెలిపారు. రద్దీ నియంత్రణకు దర్శన లైన్లలో మార్పులు చేపట్టారు. దర్శన టికెట్ల జారీ కౌంటర్ల స్థానాల్లో మార్పులు చేసినట్లు అధికారులు వెల్లడించారు. ఉచిత లడ్డూ ప్రసాదం కౌంటర్లను కూడా అధికారులు మార్చేశారు. భక్తులకు ఇబ్బంది లేకుండా నేరుగా దర్శనానికి వెళ్లేలా ఏర్పాట్లు చేశారు. కొత్త నిబంధనలకు భక్తులు సహకరించాలని ఆలయ అధికారులు విజ్ఞప్తి చేశారు.

# మెరిట్ పారదర్శకత న్యాయం నియామకాలలో
## ఇవే ప్రామాణికాలు డోలా వీరాంజనేయస్వామి

**అమరావతి:** ఏపీలో 16 వేలకుపైగా డీఎస్సీ ఉద్యోగాలను కూటమి ప్రభుత్వం పారదర్శకంగా భర్తీ చేసిందని మంత్రి డోలా బాల వీరాంజనేయస్వామి అన్నారు. మీడియాతో మాట్లాడుతూ.. మెరిట్ అభ్యర్థికి అన్యాయం జరగకూడదన్నదే చంద్రబాబు ప్రభుత్వ సిద్ధాంతమని స్పష్టం చేశారు. 20 లక్షల ఉద్యోగాల హామీలో భాగంగానే భారీగా ఉద్యోగాలను భర్తీ చేస్తున్నట్లు చెప్పారు. డీఎస్సీపై వచ్చిన వందల కేసులను చట్టపరంగా అధిగమించి నియామక ప్రక్రియను ముందుకు తీసుకెళ్లామని చెప్పారు. ఉద్యోగాల భర్తీని అడ్డుకునేందుకు ప్రతిపక్షం అనవసర రాద్ధాంతం చేస్తోందని మండిపడ్డారు.గత ప్రభుత్వ హయాంలో గ్రూప్ 1పై సిట్ నివేదిక తీవ్రమైన ప్రశ్నలు లేవనెత్తిందని మంత్రి తెలిపారు. 'అర్హత లేని వ్యక్తులతో మూల్యాంకనం చేయించారన్న ఆరోపణలపై సమాధానం ఏది? ప్రైవేట్ రిసార్టులో ఆన్సర్‌షీట్ల మూల్యాంకనం ఎందుకు జరిగింది సీసీ కెమెరాలు, అధికారిక పర్యవేక్షణ లేకుండా మూల్యాంకనం ఎలా




జరిగింది ఆధీనంలో ఉండాల్సిన ఆన్సర్‌షీట్లు ప్రైవేట్ ప్రదేశానికి ఎలా చేరాయి? వ్యక్తిగత ద్వారా మూల్యాంకనం జరిగిందన్న ఆరోపణలకు వివరణ ఏది' అంటూ ప్రశ్నల వర్షం కురిపించారు. మూల్యాంకన ప్యానల్ అర్హతలపై వచ్చిన ప్రశ్నలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.సిట్ గుర్తించిన మార్కుల వ్యత్యాసాలపై పూర్తి వాస్తవాలు బయ టపెట్టాలని మంత్రి అన్నారు. ఓఎంఆర్ షీట్లలో దిదుబాట్లు, వైట్‌నర్ వినియోగంపై ఫోరెన్సిక్ నివేదిక ఏమి చెబుతోందని అడిగారు. సంతకాలు సరిపోని దిద్దుబాట్లు, వేర్వేరు ఇంకుల వినియోగంపై విచారణ అవసరమన్నారు. ఒకే ఆన్సర్‌షీట్‌లో వేర్వేరు ఇంకులు ఎందుకని ప్రశ్నిస్తూ.. దీనిపై బాధ్యత ఎవరిదని నిలదీశారు. నియామక ప్రక్రియలో అవకతవకలు జరిగాయంటే బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. యువత భవిష్యత్తుతో చెలగాటం చేసే హక్కు ఎవరికీ లేదని అన్నారు. రాజకీయ ఆరోపణలు కాదని.. డీఎస్సీపై వాస్తవాలు, ఆధారాలు ఉంటే చూపించాలని సవాల్ విసిరారు. 'మెరిట్, పారదర్శకత, న్యాయం.. కూటమి ప్రభుత్వ నియామకాలలో ఇవే ప్రామాణికాలు' స్పష్టం చేశారు.

# ఏనుగులు ప్రజల ప్రాణాల రక్షణ ప్రభుత్వాల
## బాధ్యత కేంద్ర మంత్రి కీర్తి వర్ధన్ సింగ్

**విశాఖపట్నం:** ఏనుగుల సంరక్షణతో పాటు ప్రజల ప్రాణాలు, జీవనోపాధి రక్షణకు ప్రాధాన్యం ఇవ్వాలని కేంద్ర పర్యావరణ సహాయక శాఖ మంత్రి కీర్తి వర్ధన్ సింగ్ తెలిపారు. విశాఖలో జరిగిన ప్రపంచ ఏనుగుల దినోత్సవం-2026 ప్రారంభోత్సవ కార్యక్రమంలో కేంద్ర మంత్రి పాల్గొని ప్రసంగించారు. మానవ-ఏనుగు మధ్య ఘర్షణలు తీవ్రమైన సమస్యగా మారాయన్నారు. దీనికి తాత్కాలిక చర్యల కంటే శాస్త్రీయ పరిశోధన ఆధారిత సమగ్ర ప్రణాళిక అవసరమని తెలిపారు. ఏనుగుల సంరక్షణలో పురోగతి సాధించినప్పటికీ పంట నష్టం, ప్రాణనష్టం, అలాగే ఏనుగుల మృతి వంటి ఘటనలు పెరుగుతున్నాయన్నారు.

ఈ నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం సమగ్ర ఏనుగు సంరక్షణ ప్రణాళికను రూపొందించిందని కేంద్ర మంత్రి వెల్లడించారు. శాస్త్ర, సాంకేతిక పరిజ్ఞాన వినియోగాన్ని పెంపొందిస్తూ బందీ ఏనుగుల డీఎన్ఏ డేటాబేస్‌తో పాటు ఏనుగుల కదలికలను పర్యవేక్షించే 'గజ సూచన' యాప్‌ను వినియోగిస్తున్నామని



తెలిపారు. ఘర్షణలను తగ్గించడంలో ఏనుగుల ప్రవర్తనపై అధ్యయనానికి ఈ యాప్ కీలక పాత్ర పోషిస్తుందని పేర్కొన్నారు.

**రైల్వే మార్గాల వద్ద చర్యలు**

ఏనుగుల మృతిని నివారించేందుకు రైల్వే శాఖతో సమన్వయంగా ప్రమాదకర ప్రాంతాల్లో అండర్‌పాస్‌లు, ఫెన్సింగ్, హెచ్చరిక వ్యవస్థలు ఏర్పాటు చేస్తున్నామని కేంద్ర మంత్రి తెలిపారు. విద్యుత్ లైన్ల కారణంగా జరిగే ప్రమాదాలను తగ్గించేందుకు కూడా అవసరమైన చర్యలు చేపడుతున్నామని అన్నారు. సిక్కిం, తమిళనాడు, ఉత్తరప్రదేశ్‌లో మూడు కొత్త ఏనుగు రిజర్వులు ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఘర్షణలకు ఒకే విధమైన పరిష్కారం ఉండదని, ప్రాంతాలవారీగా కారణాలను గుర్తించి తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. తాత్కాలిక చర్యలకు పరిమితం కాకుండా ముందస్తు అంచనా ఆధారిత వ్యవస్థ అవసరమని చెప్పుకొచ్చారు.

**పరిశోధన ఆధారిత చర్యలు**

వైల్డ్‌లైఫ్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇండియా సేకరించిన డేటా ఆధారంగా ప్రమాద ప్రాంతాలను గుర్తిస్తున్నామని కేంద్ర మంత్రి అన్నారు. రాష్ట్రాల మధ్య అనుభవాలను పంచుకోవడం ద్వారా మరింత సమర్థవంతమైన పరిష్కారాలు సాధ్యమవుతాయన్నారు. ఏనుగుల సంరక్షణ, ఘర్షణల నివారణ కోసం రూ.500 కోట్ల నిధులు మంజూరయ్యాయని తెలిపారు. ఈ నిధుల ద్వారా శాస్త్రీయ చర్యలను విస్తృత స్థాయిలో అమలు చేయవచ్చన్నారు. ఏనుగులు, ప్రజల ప్రాణాలు, జీవనోపాధి రక్షణ ప్రభుత్వాల బాధ్యత అని, కేంద్ర-రాష్ట్ర సమన్వయంతోనే దీర్ఘకాలిక పరిష్కారాలు సాధ్యమవుతాయని కేంద్ర పర్యావరణ సహాయక శాఖ మంత్రి కీర్తి వర్ధన్ సింగ్ పేర్కొన్నారు.

# గన్నవరం ఎయిర్‌పోర్ట్ నుంచి
## కొత్త సర్వీసులు ప్రారంభం




**కృష్ణా:** గన్నవరం విమానాశ్రయం నుంచి కొత్త సర్వీసులు ప్రారంభమయ్యాయి. కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు ఢిల్లీ నుంచి వర్చువల్‌గా సర్వీసులను ప్రారంభించారు. దీంతో గన్నవరం నుంచి వారణాసి, కోల్‌కతాకు కొత్త సర్వీసులను ప్రముఖ విమానాయ సంస్థ ఇండిగో నడపనుంది. వారంలో 3 రోజులు గన్నవరం నుంచి ఈ సర్వీసులు నడవను న్నాయి. ప్రతి మంగళవారం, గురువారం, శనివారం రోజుల్లో గన్నవరం నుంచి వారణా సి, కోల్‌కతాకు విమానాలు అందుబాటులో ఉంటాయని ఇండిగో సంస్థ వెల్లడించింది.

ఎక్కుతుండగా..గంటలకు వారణాసిలో బయలుదేరి, సాయంత్ర 5:50 గంటలకు విజయవాడ చేరుకుంటుంది.

ఫ్లైట్ నంబర్ 6జు 6502(విజయవాడ-వారణాసి సర్వీస్): గన్నవరం ఎయిర్‌పోర్టు నుంచి సాయంత్రం 06:20 గంటలకు బయలుదేరి, రాత్రి 08: 15 గంటలకు వారణాసి చేరుకుంటుంది. అక్కడ నుంచి తిరిగి బయలుదేరి రాత్రి 10:15 గంటలకు కోల్‌కతా చేరుకుంటుంది.

తిరుగు ప్రయాణం(6జు 6501): మధ్యాహ్నం 02:10 గంటలకు కోల్‌కతాలో బయలుదేరి, వారణాసి మీదుగా సాయంత్రం 05:50 గంటలకు గన్నవరం చేరుకుంటుంది.

# బాలికలపై లైంగిక వేధింపులు
## చర్చి పాస్టర్‌కు 20 ఏళ్ల జైలు

**విజయవాడ:** సండే క్లాస్‌ల నిమిత్తం చర్చికి వచ్చే మైనర్ బాలికలపై లైంగిక వేధింపులకు పాల్పడిన కేసులో ఓ పాస్టర్‌కు విజయవాడ ప్రత్యేక పోక్సో కోర్టు తీవ్రమైన శిక్ష ఖరారు చేసింది. దోషిగా తేలిన పాస్టర్‌కు 20 ఏళ్ల కఠిన కారాగార శిక్ష విధించడంతో పాటు రూ.30,000 జరిమానా విధిస్తూ పోక్సో కోర్టు న్యాయమూర్తి కె. జయలక్ష్మి సంచలన తీర్పు వెలువరించారు.

**చర్చి పేరుతో దారుణం.. సండే స్కూల్ పిల్లలపై వేధింపులు**

విజయవాడలోని మాచవరం పోలీస్‌స్టేషన్ పరిధిలో ఉన్న ఓ చర్చిలో ప్రతి ఆదివారం జరిగే 'సండే స్కూల్'కు వచ్చే ముగ్గురు మైనర్ బాలికలతో అక్కడి పాస్టర్ అసభ్యంగా ప్రవర్తించేవాడు. వారిపై లైంగిక వేధింపులకు పాల్పడటమే కాకుండా, ఈ విషయాలు బయటకు



చెబితే తీవ్ర పర్యవసానాలు ఉంటాయని ఆ బాలికలను భయభ్రాంతులకు గురిచేసి బెదిరించేవాడు.

**2020లో కేసు నమోదు.. నేరం రుజువు**

పాస్టర్ ఆగడాలు తట్టుకోలేక బాధిత బాలికలు ధైర్యంచేసి కుటుంబ సభ్యులకు తెలపడంతో, పేరెంట్స్ 2020లో మాచవరం పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. బాధితుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి సమగ్ర దర్యాప్తు చేపట్టారు. ఈ కేసు విచారణలో భాగంగా ప్రాసిక్యూషన్ సమర్పించిన ఆధారాలు, సాక్ష్యాలను పరిశీలించిన న్యాయమూర్తి కె. జయలక్ష్మి.. నిందితుడిపై నేరం ఆధారాలతో సహా రుజువైందని స్పష్టం చేశారు.

**బాధితులకు ఆర్థిక పరిహారం**

కోర్టు దోషికి 20 ఏళ్ల జైలు శిక్షతో పాటు ఆర్థికంగా కూడా పరిహారం చెల్లించాలని ఆదేశించింది.

దోషికి రూ.30,000 జరిమా నా విధించారు. బాధితులైన ముగ్గురు చిన్నా రులకు ఒక్కొక్కరికి రూ.1,00,000 (లక్ష రూపాయలు) చొప్పున పరిహారం అందజేయాలని న్యాయస్థానం తన తీర్పులో పేర్కొంది.

# గొడ్డలిపార్టీ రెచ్చగొట్టినా రైతులు అమరావతికి
## సహకరించారు మంత్రి నారాయణ



**అమరావతి:** రాజధాని లేని రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్ అవతరించిందని.. ఏపీకి ఆర్థిక రాజధాని కట్టాలని సీఎం చంద్రబాబు భావించారని మంత్రి నారాయణ తెలిపారు. సీడ్ యాక్సెస్ రోడ్ రెండో దశను, బకింగ్ హామ్ కెనాల్‌పై స్టీల్ బ్రిడ్జిను సీఎం చంద్రబాబు ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. తెలంగాణకు వచ్చే ఆదాయం హైదరాబాద్ నుంచే ఎక్కువగా వస్తోందన్నారు. అలాగే మహారాష్ట్ర, కర్ణాటక, తమిళనాడులకు ముంబాయి, బెంగళూరు, చెన్నైల ద్వారా ఆదాయం వస్తోందని తెలిపారు. ఆర్థిక రాజధాని నిర్మాణానికి మాస్టర్ ప్లాన్‌ను సింగపూర్ ప్రభుత్వం ఉచితంగా అందించిందని చెప్పుకొచ్చారు. ఐకానిక్ భవనాల నిర్మాణం కోసం నార్మల్ ఫాస్టర్స్ లండన్ వారిని సంప్రదించినట్లు తెలిపారు. కృష్ణానది ఒడ్డున అమరావతి కడితే అన్ని జిల్లాలకు సమన్యాయం జరుగుతుందని వెల్లడించారు అమరావతి.. శ్రీకాకుళం నుంచి అనంతపురం వరకు మధ్యలో ఉంటుందని మంత్రి తెలిపారు. రైలు, రోడ్డు మార్గం అందుబాటులో ఉందన్నారు. 2015 జనవరిలో ల్యాండ్ పోలింగ్ నోటిఫికేషన్ ఇచ్చామని.. కేవలం 58 రోజుల్లో ఒక్క లిటిగేషన్ కూడా లేకుండా 34,000 ఎకరాలను రైతులు ఇచ్చారని వివరించారు. అమరావతిలో పనులు ప్రారంభించడం, టెండర్లు పిలవడం, ఇతర పనులు చేపట్టడానికి మూడున్నర సంవత్సరాలు పట్టిందన్నారు. మిగిలిన సంవత్సరం 6 నెలల్లో పదివేల కోట్లు అమరావతి కోసం ఖర్చు చేశామని అన్నారు. ఇంతలో వైసీపీ అధికారంలోకి వచ్చి మూడు రాజధానులు అంటూ మూడు ముక్కలాట ఆడిందని మంత్రి విమర్శించారు. అమరావతి నిర్మాణాన్ని ఎక్కడికక్కడ ఆపేసిందన్నారు. నిర్మాణ సంస్థల ఒప్పందాలను క్లోజ్ చేయకుండా వదిలేసిందని.. దీంతో కూటమి ప్రభుత్వం తిరిగి వచ్చాక ఆయా సంస్థలతో ఒప్పందాలను టెక్నికల్‌గా క్లోజ్ చేసి తిరిగి టెండర్లు పిలవాల్సి వచ్చిందని అన్నారు. గతంలో ఉన్న పనుల నాణ్యతను ఐఐటీ చెన్నై, హైదరాబాద్ వారితో పరీక్షింప చేసి పనులను ప్రారంభించామన్నారు. సీడ్ యాక్సిస్ రోడ్‌ను ఆనుకుని ఎలక్ట్రికల్, గ్యాస్, టెలిఫోన్ వాటర్ వంటివి అండర్ గ్రౌండ్‌లో ఉండేలా ప్లాన్ చేశామన్నారు. వైసీపీ ఓ గొడ్డలి పార్టీగా రైతులను రెచ్చగొట్టే ప్రయత్నం చేసిందని.. అయినా రైతులు అమరావతి నిర్మాణానికి సహకరించారని తెలిపారు. ఇలాంటి అమరావతి నిర్మాణంలో పాలుపంచుకునే అవకాశం కల్పించినందుకు ముఖ్యమంత్రి చంద్రబాబుకు నారాయణ ధన్యవాదాలు తెలియజేశారు.

# సీడ్ యాక్సెస్ రోడ్డులో ఆకారపు మలుపుపై అపోహలు వద్దు ఏపీ సర్కార్

**అమరావతి:** ఏపీ రాజధాని అమరావతి సీడ్ యాక్సెస్ రహదారిలోని ఎ ఆకారపు మలుపుపై కొందరు పనిగట్టుకుని దుష్ప్రచారం చేస్తున్నారని ఆంధ్రప్రదేశ్ పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ తెలిపింది. అమరావతిని ఇతర ప్రాంతాలతో కనెక్ట్ చేసే ప్రధాన సీడ్ యాక్సెస్ రహదారి నిర్మాణంపై అపోహలకు తావులేదని స్పష్టం చేసింది. భవిష్యత్తు అవసరాలకు అనుగుణంగా సీడ్ యాక్సెస్ రహదారి నిర్మాణం ఉంటుందని పేర్కొంది. ఈ రహ




దారి మూడో దశలో విజయవాడ -- చెన్నై నేషనల్ హైవే కనెక్టివిటీకి అనుగుణంగా ఈ నిర్మాణం ఉంటుందని చెప్పింది.

సీడ్ యాక్సెస్ రహదారిని మణిపాల్ హాస్పిటల్ దగ్గర జాతీయ రహదారితో అనుసంధానం చేసేలా ప్రణాళికలు చేస్తున్నట్లు పురపాలక శాఖ వెల్లడించింది. ఎలివేటెడ్ కారిడార్ నిర్మించేందుకు అనువుగా ప్రస్తుత సీడ్ యాక్సెస్ రహదారి నిర్మాణం ఉంటుందని తెలిపింది. 2017 ప్రణాళిక ప్రకారమే దొండపాడు నుంచి తాడేపల్లి వరకూ ఎలివేటెడ్ కారిడార్‌ను నిర్మిస్తున్నట్లు పేర్కొంది. రాజధాని అమరావతికి, మంగళగిరి, విజయవాడలతో కనెక్టివిటీ పెంచేలా స్టీల్ బ్రిడ్జి, సీడ్ యాక్సెస్ రహదారులు అందుబాటులోకి వచ్చాయని తెలిపింది.

సీడ్ యాక్సెస్ రహ దారి కనెక్టివిటీ అందుబాటులోకి రావటంతో కృష్ణా కరకట్టపై వాహనాల రద్దీ తగ్గనుందని పేర్కొంది.

# నేతాజీని అవమానించిన బీజేపీ ఎంపీ

## రాష్ట్ర గౌరవ పురస్కారాన్ని ఉపసంహరించుకున్న ప్రభుత్వం

**కోల్‌కతా:** నేతాజీ సుభాష్ చంద్ర బోస్‌పై అభ్యంతరకర వ్యాఖ్యలు చేసిన బీజేపీ ఎంపీ నాగేంద్ర రాయ్ అలియాస్ అనంత మహారాజ్‌పై పశ్చిమ బెంగాల్‌లోని బీజేపీ ప్రభుత్వం చర్యలు చేపట్టింది. గత ప్రభుత్వం ఆయనకు ప్రదానం చేసిన అత్యున్నత పౌర పురస్కారం 'బంగా విభూషణ్'ను గురువారం ఉపసంహరించుకున్నది. రాష్ట్రానికి, ప్రజలకు అందించిన విశిష్టమైన, ఆదర్శప్రాయమైన సేవలకు గుర్తింపుగా 'బంగా విభూషణ్' పురస్కారాన్ని ప్రదానం చేస్తారని, దీనికి అత్యున్నత స్థాయి గౌరవ ప్రతిష్టలు ఉన్నాయని రాష్ట్ర ప్రభుత్వం తెలిపింది. అయితే బీజేపీ ఎంపీ నాగేంద్ర రాయ్‌కు ఈ పురస్కారాన్ని కొనసాగించడం అనేది ఆ పురస్కారం గౌరవం, ప్రతిష్ట, ఉద్దేశాలకు విరుద్ధమని ప్రభుత్వం ఆరోపించింది. ఈ నేపథ్యంలో 2026 ఫిబ్రవరి 21న





నాగేంద్ర రాయ్‌కు ప్రదానం చేసిన 'బంగా విభూషణ్' పురస్కారాన్ని పశ్చిమ బెంగాల్ ప్రభుత్వం తక్షణమే ఉపసంహరించుకుని రద్దు చేసినట్లు ఒక ప్రకటనలో పేర్కొంది. అయితే నిర్దిష్ట ఉల్లంఘనకు కారణం ఏమిటన్నది ప్రభుత్వం ప్రస్తావించలేదు.

మరోవైపు నేతాజీ సుభాష్ చంద్ర బోస్‌పై బీజేపీ ఎంపీ నాగేంద్ర రాయ్ సోషల్ మీడియాలో వివాదస్పద పోస్ట్ చేశారు. నేతాజీని 'యుద్ధ నేరస్థుడు'గా అభివర్ణించారు. భారత స్వాతంత్ర్య పోరాటంలో ఆయన నాయకత్వాన్ని, ఆజాద్ హింద్ ఫౌజ్‌లో ఆయన పాత్రను ప్రశ్నించారు.

సీఎం సువేందు అధికారి దీనిపై స్పందించారు. స్వాతంత్ర్య సమర యోధుడు, బెంగా ల్‌లో అత్యంత గౌరవనీ యులైన నేతాజీపై అభ్యంతరకర వ్యాఖ్యలు చేసేవారిపై అరెస్ట్‌తో సహా కఠిన చర్యలు తీసుకోవాలని పోలీసులను ఆదేశించారు. ఈ ఆదేశాలు జారీ చేసిన 24 గంటల లోపే నాగేంద్ర రాయ్‌కు గతంలో ప్రదానం చేసిన అత్యున్నత పౌర పురస్కారం 'బంగా విభూష ణ్'ను కూడా ప్రభుత్వం వెనక్కి తీసుకున్నది.

# అమెరికాలో తల్లి సోదరుడిని చంపిన భారతీయ సంతతి టీనేజర్

**మాసాచుసెట్స్:** .. తన తల్లి, సోదరుడిని హత్య చేశాడు. ఈ ఘటన మసాచుసెట్స్ శివారు ప్రాంతంలో జరిగింది. నిందితుడిని అర్జున్ అరవింద్‌గా గుర్తించారు. అతనిపై పలు నేరాభియోగాలు నమోదు చేశారు. 14 ఏళ్ల సోదరుడు సిద్దార్థ అరవింద్, 45 ఏళ్ల సుధా వెంకటేశన్ హత్యకు గురయ్యారు. ఇంట్లోని ఇద్దర్నీ చంపేసి.. అర్జున్ తన తల్లి కారుతో పరారీ అయ్యాడు. ఏ ఆయుధంతో అతను తన ఫ్యామిలీని చంపేశాడన్న విషయాన్ని ఇంకా మెడికల్ ఆఫీసర్లు ధ్రువీకరించలేదు. ఆక్టాన్‌లో ఉన్న మార్థా లేన్ ఇంటిలో ఈ మర్డర్ జరిగినట్లు పోలీసులు వెల్లడించారు. బోస్టన్‌కు సుమారు 48 కిలోమీటర్ల దూరంలో ఈ ప్రాంతం ఉన్నది. ఆగస్టు 11వ తేదీన ఆక్టన్ పోలీసులకు అర్జున్ తండ్రి నుంచి ఫోన్ వెళ్లింది. ఇంట్లో ఉన్న కుటుంబీకులు రెస్పాండ్ కావడం లేదని అతను ఫిర్యాదు చేశాడు. వారి ఇంటికి ఓ ట్యూటర్ వెళ్లగా, ఇంట్లో ఎవరూ కాంటాక్టు కాలేదు. దీంతో ఆ ట్యూటర్ అర్జున్ తండ్రికి



ఫోన్ చేశాడు. అయితే నిందితుడి తండ్రి ఇంటికి ఫోన్ చేసే ప్రయత్నం చేశాడు. కానీ ఫోన్‌కు స్పందించకపోవడంతో అతను పోలీసులకు ఫిర్యాదు చేశాడు.

# ప్రభుత్వ మెడికల్ కాలేజీ ఆసుపత్రి

## టాయిలెట్‌లో నర్సు అనుమానాస్పద మృతి




**కోల్‌కతా:** ప్రభుత్వ మెడికల్ కాలేజీ ఆసుపత్రి టాయిలెట్‌లో ఒక నర్సు అనుమానాస్పదంగా మరణించింది. టాయిలెట్ డోర్ బ్రేక్ చేసి ఆమె మృతదేహాన్ని బయటకు తెచ్చారు. పోలీసులు ఈ సంఘటనపై దర్యాప్తు చేస్తున్నారు. పశ్చిమ బెంగాల్ రాజధాని కోల్‌కతాలో ఈ సంఘటన జరిగింది. నీల్‌రతన్ సిర్కార్ మెడికల్ కాలేజ్ అండ్ హాస్పిటల్‌లోని గైనకాలజీ విభాగంలో 30 ఏళ్ల రూపాలి బర్మన్ నర్సుగా పని చేస్తున్నది. బుధవారం రాత్రి 8 గంటలకు నైట్ డ్యూటీకి ఆమె హాజరైంది.కాగా, ఒక రోగికి వైద్య సేవలు అందించిన తర్వాత రాత్రి 10.20 గంటల సమయంలో హెచ్‌డీ యూనిట్‌లోని టాయిలెట్‌లోకి నర్సు రూపాలి వెళ్లింది. ఆమె ఎంతకూ తిరిగి రాకపోవడంతో సహచరులు పిలిచారు. టాయిలెట్ నుంచి ఎలాంటి స్పందన లేకపోవడంతో వారు ఆందోళన చెందారు. టాయిలెట్ డోర్ బ్రేక్ చేసి లోపలకు వెళ్లి చూశారు. నర్సు రూపాలి నేలపై అపస్మారక స్థితిలో పడి ఉండటంతో వెంటనే ట్రాలీపై చికిత్స కోసం తరలించారు. అయితే డాక్టర్లు పరీక్షించే లోపే ఆమె మరణించినట్లు నిర్ధారించారు.మరోవైపు ఈ సమాచారం తెలుసుకున్న పోలీసులు ఆ ప్రభుత్వ మెడికల్ కాలేజీ ఆసుపత్రికి చేరుకున్నారు. నర్సు రూపాలి మృతదేహాన్ని పోస్ట్‌మార్టం కోసం తరలించారు. ఆత్మహత్యపై ఎలాంటి అనుమానాలు లేవని పోలీస్ అధికారి తెలిపారు. ఏం జరిగిందో తెలుసుకునేందుకు టాయిలెట్ వద్ద ఉన్న సీసీటీవీ ఫుటేజ్‌ను పరిశీలిస్తున్నట్లు వెల్లడించారు.అయితే ఆరోగ్య శాఖ కూడా ఈ సంఘటనపై ప్రత్యేకంగా విచారణ ప్రారంభించింది. దీని కోసం ఒక కమిటీని ఏర్పాటు చేసింది. ఈ కమిటీ ఏడు రోజుల్లోగా ఆరోగ్య శాఖకు నివేదిక సమర్పించాలని ఆదేశించారు.

# దారుణం రెంట్ కోసం వెళ్లిన దంపతులపై

# పిట్‌బుల్ కుక్క దాడి ఒళ్లు గగుర్పొడిచే

**పంజాబ్:** పంజాబ్ లోని పాటియాలా పట్టణంలో దారుణ ఘటన జరిగింది. ఒక ఇంటికి వెళ్లిన దంపతులపై, ఆ ఇంటికి చెందిన పిటబుల్ కుక్క విచక్షణారహితంగా దాడి చేసింది. ఈ ఘటనలో ఆ దంపతులకు తీవ్ర గాయాలయ్యాయి. అందులోనూ మహిళ తీవ్ర రక్తస్రావానికి గురైంది. బుధవారం జరిగిన ఈ ఘటనకు సంబంధించిన వివరాలివి. పంజాబ్‌లోని పాటియాలాకు చెందిన అంకిత్ సబర్వాల్, షిఫాలి సబర్వాల్ దంపతులు ఇల్లు అద్దెకు తీసుకోవాలనుకున్నారు. ఇందుకోసం ఒక ఇంటికి వెళ్లారు. ఆ ఇంటి గేట్ తీయగానే, ఒక పిట్‌బుల్ కుక్క వచ్చి, ఇద్దరిపై విచక్షణారహితంగా దాడి చేసింది.ఆ దంపతులు ఎంత విడిపించేందుకు ప్రయత్నించినా సాధ్యం కాలేదు. చివరికి ఇంటి ఓనర్ వచ్చి తన పెంపుడు కుక్కను విడదీసేందుకు ప్రయత్నించినా విడిచిపెట్టలేదు. దీంతో ఆమె కర్ర తీసుకొచ్చి మరీ ఆ కుక్కను కొట్టింది. అలాగే,






అక్కడున్న వారు కూడా కర్రలతో ఆ కుక్కపై దాడి చేసి, దంపతుల్ని రక్షించేందుకు ప్రయత్నించారు. వారు ఎంతగా ప్రయత్నించినా.. ఆ కుక్క మాత్రం వారిపై విచక్షణారహితంగా దాడి చేసింది. ఒకపక్క అక్కడున్న వారు కర్రలతో దాడి చేస్తున్నా ఆ కుక్క మాత్రం వారిని విడిచిపెట్టలేదు. చాలా సేపటి తర్వాత కుక్క వారిని విడిచేసింది. ఈ లోపే దంపతులకు తీవ్ర గాయాలయ్యాయి. ముఖ్యంగా మహిళకు తీవ్ర రక్తస్రావం జరిగింది. క్షణాల్లోనే ఆమె ఒంటిపై నుంచి రక్తం కారింది. తర్వాత ఆ దంపతులు ఆస్పత్రిలో చేరారు. భర్తకు అయిన గాయాలకు చికిత్స అందుతోంది. అయితే, భార్యకు తీవ్ర గాయాలయ్యాయి.ప్రస్తుతం ఆమె వైద్యుల పర్యవేక్షణలోనే ఉంది. ఆమెకు శస్త్రచికిత్స అవసరం అని వైద్యులు తెలిపారు. ఈ ఘటనపై బాధితుడు అంకిత్ తీవ్ర ఆవేదన వ్యక్తం చేశాడు. తమకు న్యాయం చేయాలని డిమాండ్ చేస్తున్నాడు. కుక్కను పెంచుకున్న యజమానులపై కేసు నమోదు చేయాలని డిమాండ్ చేస్తున్నాడు. ఈ ఘటనపై పోలీసులకు కూడా ఫిర్యాదు చేశారు. దీనిపై విచారణ జరుగుతోంది. ఈ ఘటనకు సంబంధించిన దృశ్యాలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. దేశంలో పెంచడానికి అనుమతి లేని పిట్‌బుల్ కుక్కల్ని పెంచేందుకు ఎవరు అనుమతించారు అంటూ నెటిజన్లు ప్రశ్నిస్తున్నారు.

# చీకట్లో బంగ్లాదేశ్ తీవ్ర విద్యుత్ సంక్షోభంలో దేశం

## సాయం చేయాలంటూ ఇండియాకు వినతి



కొద్ది రోజులుగా బంగ్లాదేశ్ చీకట్లో మగ్గుతోంది. దేశం ఎప్పుడూ లేని విధంగా, తీవ్ర విద్యుత్ సంక్షోభాన్ని ఎదుర్కుంటోంది. దేశంలోని అనేక ప్రాంతాల్లో ఏకంగా 9–10 గంటల విద్యుత్ కోతలు నమోదవుతున్నాయి. తారిక్ రహమాన్ ఆధ్వర్యంలోని ప్రభుత్వం ఈ విద్యుత్ సంక్షోభాన్ని ఎదుర్కోలేకపోతోంది. చివరకు భారత్ సాయం కావాలని కోరింది. గతంలో ఎప్పుడూ లేని విద్యుత్ సంక్షోభాన్ని ప్రస్తుతం బంగ్లాదేశ్ ఎదుర్కుంటోంది. తగినంత విద్యుత్ సరఫరా చేయలేకపోవ డంతో దేశమంతా భారీ విద్యుత్ కోతలు కొనసాగుతున్నాయి. గ్రామీణ ప్రాంతాల్లో దాదాపు 10 గంటల వరకు కోతలు అమలవుతున్నాయి.దేశంలో 18,000 మెగావాట్ల విద్యుత్ డిమాండ్ ఉండగా, ఉత్పత్తి మాత్రం 13,000 వాట్లకు తక్కువగానే ఉంది. అసలే, అక్కడి ప్రజలు ప్రస్తుతం తీవ్రమైన ఎండ, ఉక్కపోతలతో అల్లాడతున్నారు. అలాంటి పరిస్థితుల్లో విద్యుత్ కోతలు విధిస్తుండటంతో ప్రజలు ప్రభుత్వంపై తీవ్ర ఆగ్రహానికి గురవుతున్నారు. ఈ క్రమంలో స్థానిక విద్యుత్ పంపిణీ కేంద్రాలైన పవర్ స్టేషన్లపై, అధికారు లపై ప్రజలు దాడులు చేస్తున్నారు. దీంతో పవర్ స్టేషన్ల వద్ద రక్షణ కల్పించాల్సిందిగా పోలీసుల్ని ప్రభుత్వం ఆదేశించింది. విద్యుత్ కోతను ఎదుర్కొనేందుకు పరిశ్రమలకు విద్యుత్ సరఫరా తగ్గించివేసింది. అలాగే, రాజధాని ఢాకాతోపాటు అనేక నగరాల్లో షాపులు, ఇతర వాణిజ్య, వ్యాపార సంస్థలు, షాపింగ్ మాల్స్ అన్నీ రాత్రి 8.00 గంటలకే మూసేయాలని ఆదేశించింది. రైతులు కూడా తీవ్ర విద్యుత్ సంక్షోభాన్ని ఎదుర్కొంటున్నారు. ప్రధానంగా రైతులు, వ్యాపార సంస్థల యజమానులు, పరిశ్రమలు విద్యుత్ కొరత ప్రభావానికి గురవుతున్నాయి.ఈ విద్యుత్ సంక్షోభానికి కారణం చమురు కొరత. తగినంత చమురు లేకపోవడం వల్ల విద్యుత్ ఉత్పత్తి చేయలేకపోతోంది. బంగ్లాదేశ్ 90 శాతం చమురును, 30 శాతం గ్యాస్‌ను విదేశాల నుంచి దిగుమతి చేసుకుంటుంది. అయితే, విదేశాల నుంచి తగినంత చమురు లేకపోవడంతో విద్యుత్ ఉత్పత్తికి ఆటంకం ఏర్పడుతోంది.

ఈ నేపథ్యంలో సాయం చేయాల్సి ందిగా ఇండియాను బంగ్లాదేశ్ కోరింది. భారీ గా తమకు డీజిల్ కావాలని ఇండియాను బంగ్లాదేశ్ అడిగింది. ఈ అంశంపై ఇండియా ఇంకా స్పందించలేదు. నిజానికి రెండు దేశాల మధ్య సంబంధాలు అంతంతమాత్రంగానే ఉన్నప్పటికీ.. బంగ్లాదేశ్‌కు గతంలో ఇండియా డీజిల్ సరఫరా చేసింది.

# నా మాటకు విలువ లేదు

# అందుకే పార్టీ మారా

**పంజాబ్:** ఆమ్ ఆద్మీ పార్టీ లో తన మాటకు విలువ లేకపోవడంతోనే బీజేపీ లో చేరినట్లు మాజీ క్రికెటర్, రాజ్యసభ సభ్యుడుహర్భజన్ సింగ్ తెలిపారు. క్రీడల అభివృద్ధి కోసం పనిచే యాలనే ఉద్దేశంతోనే ఆప్‌లో చేరానని, తన సూచనలు పార్టీ పెద్దలు పట్టించు కోకపోవడంతో బయటకు రావాల్సి వచ్చిందని ఓ పాడ్‌కాస్ట్‌లో చెప్పారు. ఈ ఏడాది ఏప్రిల్‌లో హర్భజన్‌తోపాటు మరో ఆరుగురు ఆప్ ఎంపీలు బీజేపీలో చేరారు. ఈ నేపథ్యంలో హర్భజన్ తాజాగా వివరణ ఇచ్చారు.రాజ్యసభలో ఆప్ తరఫున ప్రాతినిధ్యం వహించేందుకు పంజాబ్ సీఎం భగవంత్ మాన్ నన్ను పార్టీలోకి ఆహ్వానించారు. ఆ సమయంలో క్రీడలకు సంబంధించిన అంశాలను మాత్రమే ప్రస్తావిస్తానని ఆయనతో చెప్పాను. రాజకీయాల గురించి మాట్లాడనని స్పష్టంచేశా' అని చెప్పారు. పంజాబ్‌లోనే కాకుండా దేశవ్యాప్తంగా క్రీడలను ప్రోత్సహించేందుకు అవకాశం రావడంతోనే ఆప్‌లో చేరానని అన్నారు. కానీ నా ఆలోచనలను ఎవరూ పట్టించుకోలేదని, కనీసం ఒక్క సూచననైనా అమలు చేసి ఉంటే



పార్టీని వీడేవాడిని కాదని హర్భజన్ చెప్పారు. పార్టీని వీడిన తర్వాత ఆప్ తనను విమర్శించడాన్ని ఆయన తప్పుబట్టారు. తన ఇంటి వద్ద నిరసనలు చేపట్టి దిష్టిబొమ్మను దహనం చేయడంపై స్పందిస్తూ.. 'నేను ఎవరిని మోసం చేశాను దేశ ప్రజలు నన్ను క్రికెట్ కారణంగా ప్రేమించారు. పంజాబ్ కోసం మీరు ఏం చేశారో చెప్పాలి. నన్ను ద్రోహి అని పిలిచినంత మాత్రాన నేను ద్రోహిని కాను' అని అన్నారు. పంజాబ్‌లో మాదకద్రవ్యాల సమస్య తీవ్రంగా ఉందని హర్భజన్ ఆందో ళన వ్యక్తం చేశారు.

**మత్తుపదార్థాలు యువత భవిష్యత్తు ను నాశనం చేస్తున్నాయ న్నారు.**

ఒకప్పుడు క్రీడల్లో పంజాబ్ అగ్రస్థానంలో ఉండేదని ఈ సందర్భంగా గుర్తుచేశారు. పంజాబ్‌లోని ఓ చిన్న గ్రామం నుంచి ఒకప్పుడు తొమ్మిది మంది హాకీ ఆటగాళ్లు జాతీయ జట్టుకు ప్రాతినిధ్యం వహించారని తెలిపారు. ప్రస్తుతం మాదకద్రవ్యాలు విపరీత ంగా పెరగడంతో యువత తీవ్రంగా నష్టపో తోందన్నారు.

# హాఫీజ్ సయీద్‌పై ప్రశంసలు భారత్‌పై పరుష వ్యాఖ్యలు

నిషేధిత ఉగ్రవాద సంస్థ లష్కర్ ఎ తైబా చీఫ్‌పై పాకిస్థాన్ మాజీ మంత్రి అవామీ ముస్లిం లీగ్ నాయకుడు షేక్ రషీద్ అహ్మద్‌ప్రశంసల వర్షం కురిపించారు. అదేవి ధంగా భారత్‌పై విషంకక్కారు. లష్కర్ ఎ తైబా చీఫ్ హాఫీజ్ సయీద్‌కు తాను సేవకు డినని ఆయన ప్రకటించారు. హాఫీజ్ సయీద్ వెంట పాకిస్థాన్‌తోపాటు తాము ఉన్నామని ఈ సందర్భంగా ప్రకటించారు. పాకిస్థాన్ వైపు కనీసం కన్నెత్తి చూస్తే భారత్‌ను అల్లా నాశనం చేస్తారని హెచ్చరించారు.భారత దేశంలో పక్షుల కిలకిలారావాలు వినపడవని అన్నారు. దేవాలయాల్లో గుడి గంటలు కూడా మోగవని తీవ్ర స్వరంతో పాకిస్థాన్ మాజీ మంత్రి పేర్కొన్నారు. భారత్‌లో పాకిస్థాన్‌కు వ్యతిరేకంగా



ఏం జరగదని ఆయన అన్నారు. అమెరికా పర్యటనలో ఉన్నప్పుడు తన ఫోన్‌లో హాఫీజ్ సయీద్ ఫోన్ నెంబర్‌ను అధికారులు గుర్తించారని చెప్పారు. దాంతో ఆ దేశం నుంచి తనను బహిష్కరించారని ఈ సందర్భంగా పాక్ మాజీ మంత్రి షేక్ రషీద్ అహ్మద్ గుర్తు చేసుకున్నారు.బహిరంగ సభలో షేక్ రషీద్ చేసిన ఈ వ్యాఖ్యల వీడియో వైరల్ అవుతోంది. లష్కర్ ఎ తైబా సీనియర్ కమాండర్, పాకిస్థాన్ మార్కజీ ముస్లిం లీగ్ అధ్యక్షుడు ఖాలీద్ మసూద్ సంధుతోపాటు ఆ సంస్థ కేంద్ర సలహా కమిటీ సభ్యుడు ఖారీ మొహమ్మద్ యాకూబ్ షేక్ సమక్షంలో పాకిస్థాన్ మాజీ మంత్రి ఈ వ్యాఖ్యలు చేశారు. పాకిస్థాన్ మాజీ ప్రధాని ఇమ్రాన్‌ఖాన్‌కు షేక్ రషీద్ అహ్మద్ ముఖ్య అనుచరుడిగా ఉన్నారు. 2020 నుంచి 2022 వరకు ఇమ్రాన్ క్యాబినెట్‌లో దేశ అంతర్గత వ్యవహారాల శాఖ మంత్రిగా పనిచేశారు.

Edited,Printed,Published and Owend by CHITELA KRISHANA ,Printed at sravanthi prienters ,
rtc crss road ,Hyderabad-500001. Published at:4-80/1, VIKARABAD, Telangana.